RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam








# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 ‖ సంచిక : 46 ‖ ఆదిలాబాద్ ‖ బుధవారం,జూన్ 18, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12


# బనకచర్ల పై నేడు సచివాలయంలో సమావేశం

- ముఖ్య అతిధులుగా పాల్గొన నున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రత్యేక అతిధులుగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు అహ్వానం
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు స్వయంగా ఫోన్ లో మాట్లాడిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అందుబాటులో ఉన్న లోకసభ, రాజ్యసభ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి అహ్వానించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- హాజరు కానున్న తెలంగాణా లోకసభ, రాజ్యసభ సభ్యులు
- గోదావరి-బనకచర్ల పై తదుపరి చర్యలకు కార్యాచరణ ప్రణాళికకు సన్నాహాలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ : గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును మరింత గట్టిగా ప్రతిఘటించడంతో పాటు కేంద్ర జలసంఘం అనుమతులు ఇవ్వకుండా ఒత్తిడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.అందులో భాగంగ బుధవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర సచివాలయంలో లోకసభ,రాజ్యసభ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొననున్న ఈ సమావేశంలో ప్రత్యేక అతిధులుగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లను అహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్ చేసి సమావేశానికి అహ్వానించారు.అందుబాటులో ఉన్న లోకసభ సభ్యులు,రాజ్యసభ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ మేరకు నేడిక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,తాను 2025 జూన్ 3 న కొత్త ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ ను స్వయంగా కలిసి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తరపున అభ్యంతరాలను లేవ నెత్తిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అందుకు ప్రతిగా స్పందించిన కేంద్రమంత్రి సి.ఆర్ పాటిల్ స్పందిస్తూ 2025 మే 28 న తనకు రాసిన లేఖలో గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన డి.పి.ఆర్ కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటి వరకు అందలేదని చెబుతూనే అది అందిన మీదట నీటి కేటాయింపులలో ప్రస్తుతం ఉన్న మార్గదర్శకాలు,ట్రిబ్యునల్ తీర్పులు,అంతర్ రాష్ట్ర ఒప్పందాలతో పాటు 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాలను పరిగణనలోకి తీసుకున్నకే సమీక్షిస్తామన్నారు.తిరిగి 2025 జూన్ 13 న తిరిగి తాను కేంద్ర జలశక్తి మంత్రికి రాసిన లేఖలో గోదావరి-బనకచర్ల లింక్ పథకంపై అభ్యంతరాలను తెలియ పరచడం జరిగిందన్నారు.అంతే గాకుండా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులను కేంద్ర జల సంఘం నిలువరించాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన ఉటంకించారు. వీటన్నింటినీ సమీక్షించిన మీదట గోదావరి-బనకచర్ల విషయంలో భవిష్యత్ లో అనుసరించాల్సిన వ్యూహం పై బుధవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో లోకసభ, రాజ్యసభ సభ్యులతో సమావేశం ఏర్పటు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

# గో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించండి...

- ముగ్గురు అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- తొలి దశలో నాలుగు ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



హైదరాబాద్: రాష్ట్రంలో గో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లోని విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని సీఎం నియమించారు. పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావుతో కూడిన కమిటీ ఈ విషయంలో లోతైన అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని... స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృత్యువాత పడుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పరిస్థితులను అధిగమించి గోవుల సంరక్షణే ధ్యేయంగా తొలుత రాష్ట్రంలోని నాలుగు ప్రదేశాల్లో అత్యాధునిక వసతులతో గోశాలలు నిర్మించాలని సీఎం సూచించారు. ప్రముఖ దేవస్థానాల ఆధ్వర్యంలో కోడె మొక్కులు చెల్లించే వేములవాడ, యాదగిరిగుట్ట, హైదరాబాద్ నగర సమీపంలోని ఎనికేపల్లి, పశు సంవర్ధక శాఖ విశ్వ విద్యాలయం సమీపంలో విశాల ప్రదేశాల్లో తొలుత గోశాలలు నిర్మించాలని సీఎం సూచించారు. భక్తులు అత్యధిక భక్తిశ్రద్ధలతో సమర్పించే కోడెల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపర్చాలని సీఎం సూచించారు. వేములవాడ సమీపంలో వంద ఎకరాలకు తక్కువ కాకుండా గోశాల ఉండాలని సీఎం తెలిపారు. గో సంరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా వెనుకాడదని సీఎం స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో గోశాలల నిర్వహణకు సంబంధించిన అప్రోచ్ పేపర్‌ను అధికారులు సీఎంకు అందజేశారు. సమావేశంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, శ్రీనివాసరాజు, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు.

న్యూ ఢిల్లీ, : ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో, ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న లేదా ప్రయాణిస్తున్న తెలంగాణ వాసులు,విద్యార్థులకు సహాయం అందించేందుకు, తెలంగాణ ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు రెండు దేశాల భారత రాయబార కార్యాలయాల నుంచి లభించిన తాజా సమాచారం ప్రకారం, ఇప్పటి వరకు తెలంగాణకు చెందిన ఎవరూ ప్రభావితమైనట్టు సమాచారం లేదు. అయినప్పటికీ, భవిష్యత్ పరిణామాల దృష్ట్యా ముందు జాగ్రత్తగా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడమైనది. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో, ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదిస్తూ అవసరమైతే తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు.

**సహాయం కోసం ప్రజలు క్రింది నెంబర్లను సంప్రదించవచ్చు:**

శ్రీమతి వందన,పి.ఎస్, రెసిడెంట్ కమిషనర్ - 091 9871999044
శ్రీ జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ - 091 9643723157
శ్రీ జావేద్ హుస్సేన్, లైజన్ ఆఫీసర్ - 091 9910014749
శ్రీ సిహెచ్. చక్రవర్తి, పౌర సంబంధాల అధికారి - 091 9949351270

## 3 ఎకరాల వరకు రైతు భరోసా నిధుల జమ

-మంగళవారం 1551.89 కోట్లు విడుదల

మూడెకరాల వరకు ఉన్న రైతులందరి ఖాతాలలోకి మంగళవారం ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల జమ చేయడం జరిగిందని, అందుకోసం 1551.89 కోట్లు విడుదల చేశామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 10.45 లక్షల మంది రైతులకు సంబంధించిన 25.86 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశామన్నారు. ఎకరాలతో సంబంధం లేకుండా మిగిలిన వారందరికి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

## కేటీఆర్ మొబైల్ ఫోన్, లాప్టాప్ ఏసీబీకి ఇవ్వాల్సిన అవసరం లేదు

-స్పష్టంగా పేర్కొన్న న్యాయవాదుల బృందం

ఫార్ములా ఈ విచారణ సందర్భంగా కేటీఆర్ మొబైల్ ఫోన్లతో పాటు ల్యాప్టాప్ ఇవ్వాలన్న ఏసీబీ అంశంపై ఆయన న్యాయవాదులతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ప్రాథమికంగా కేటీఆర్ న్యాయవాదులు పేర్కొనదాన్ని ప్రకారం... ప్రస్తుతం నడుస్తున్న విచారణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి సంబంధించినది. రాష్ట్ర



ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత రేసు నిర్వహణ పూర్తిగా అధికారుల యంత్రాంగం ద్వారా సాగింది. ఇందులో కేటీఆర్ గారు నిర్ణయానికి మినహా వ్యక్తిగతంగా పరిమిత పాత్ర మాత్రమే వహించారు.ఫార్ములా ఈ కేసు అనేది ప్రభుత్వ లావాదేవీకి సంబంధించినదే తప్ప, వ్యక్తిగత సంభాషణకు సంబంధించి కాదు అని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశానికి సంబంధించిన అవగాహన ఒప్పందాలతో పాటు ఆయా సంస్థలతో జరిగిన ఒప్పందాలన్నీ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్నాయని, జరిగిన ప్రతి నగదు లావాదేవీ అధికారికంగా బ్యాంకుల ద్వారా జరిగినప్పుడు, అప్పట్లో మంత్రిగా ఉన్న కేటీఆర్ గారి వ్యక్తిగత సమాచారం అడిగే హక్కు ఏసీబీకి లేదన్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న సమయంలో కేవలం రాజకీయ వేధింపుల కోణంలో మొబైల్ ఫోన్ అడగడం వెనక న్యాయసమ్మతమైన కారణాలు లేవని న్యాయవాదులు పేర్కొన్నారు.విచారణ సంస్థలు ఒక పౌరుడి నుండి సేకరించిన సమాచారాన్ని తిరిగి అదే పౌరుడిపై వాడే కుట్ర చేయడం అన్యాయమని గతంలో హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చాయని న్యాయవాదులు గుర్తు చేశారు.

పైగా, వ్యక్తిగతంగా వాడే ఫోన్లను ఎలాంటి కోర్టు తీర్పు లేకుండా, వాటితో నేరుగా ఆరోపణల సంబంధం లేనప్పుడు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అంతేకాక, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, ఐటీ చట్టం ప్రకారం, ప్రైవసీ హక్కులకు విఘాతం కలిగించేలా ఉంటుంది అన్నారు.

ఈ చట్టాల ప్రకారం కేవలం కోర్టు తీర్పు ఉన్నప్పుడు మాత్రమే విచారణ సంస్థలు మొబైల్, ల్యాప్టాప్ లాంటి పర్సనల్ డివైజులు అడగవచ్చని వివరించారు. అంతేకాక, ఎలాంటి ప్రజాప్రయోజనం లేని సందర్భంలో విచారణ సంస్థలు ఇలాంటి ఆదేశాలు ఇవ్వలేవన్నారు. ఎటువంటి నిధుల దుర్వినియోగం లేకుండా, స్కాం లేని పరిస్థితిలో ఈ కేసు పూర్తిగా రాజకీయ వేధింపుల కోణంలో జరుగుతోందని స్పష్టంగా పేర్కొన్నారు.

# ఆహారంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

- టూరిజం ప్లాజాలో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీలు
- రెస్టారెంట్ ను పరిశీలించి, పర్యాటకులతో మాట్లాడిన మంత్రి

టూరిజం ప్లాజా హెటల్స్ లో పరిశుభ్రత పాటించాలని, ఆహారంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బేగంపేటలోని టూరిజం ప్లాజా హెటల్ లో మంగళవారం ఉదయం మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీలు చేశారు. రెస్టారెంట్ అంతా కలియతిరుగుతూ.. ఆహార పదార్థాలను, కిచెన్ ను పరిశీలించారు. . అల్పాహారం చేస్తున్న పర్యాటకులు, అతిధులతో మంత్రి జూపల్లి మాట్లాడారు. ఆహార నాణ్యత, రుచి గురించి ఆరా తీశారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. హరిత హెటల్స్ లో సౌకర్యాలు, ఆహార నాణ్యతపై నిరంతరం పరిశీలన కొనసాగిస్తామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యాటకులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత హెటల్స్ నిర్వాహకులపై ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ



ఆదాయం పెంచడంతో పాటు పర్యాటకులు, అతిధుల కోసం మెరుగైన సౌకర్యాలు, వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని అన్నారు. ఆహ్లాదకరమైన వాతారణం ఉండేలా హరిత హెటల్స్ ను తీర్చిదిద్దుతామని చెప్పారు.

## భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

-ఆయా జిల్లా కలెక్టర్లకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం

హైదరాబాద్ :- తెలంగాణ సమాజంలో భూమి కీలకమైన అంశమని గత ప్రభుత్వం ధరణి పోర్టల్ వల్ల చేసిన తప్పిదాల వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వందల కుటుంబాలు భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నాయని భూ భారతి చట్టం ద్వారా ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయా జిల్లా కలెక్టర్లకు సూచించారు. కొత్తగా నియమితులైన సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, సిద్దిపేట కలెక్టర్ హైమావతి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, నిజామాబాద్ కలెక్టర్ వినయకృష్ణారెడ్డి, స్టాంప్స్ % రిజిస్ట్రేషన్ స్పెషల్ సెక్రటరీ రాజీవ్‌గాంధీ హనుమంతు మంగళవారం సచివాలయంలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూములకు సంబంధించి రైతులు అనుభవించిన కష్టాలకు, బాధలకు విముక్తి కల్పించేలా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వచ్చే రెండు నెలలు రెవెన్యూ శాఖకు అత్యంత కీలకమైనవని భూ సమస్యల పరిష్కారానికి గడువుగా నిర్ణయించిన ఆగస్టు 15నాటికి న్యాయబద్ధమైన అన్ని దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.

# సంపాదకీయం

## విమానయానం గాలిలో దీపం

ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్ర సీజన్‌లో వరసగా చోటు చేసుకొంటున్న హెలికాప్టర్ ప్రమాదాలు ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఆదివారం కేదార్‌నాథ్‌నుంచి గౌరీకుండ్‌కు వస్తున్న హెలికాప్టర్ గుప్తకాశి వద్ద కూలిపోవడంతో పైలట్, రెండేళ్ల చిన్నారి సహా హెలికాప్టర్‌లోని మొత్తం ఏడుగురూ చనిపోయారు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైన నెలన్నర రోజుల్లోనే ఇది అయిదో హెలికాప్టర్ ప్రమాదం కావడం గమనార్హం. ఇంతకు ముందు కూడా గత మే 8న ఉత్తర కాశీలో గంగోత్రికి యాత్రికులను తీసుకు వెళ్తున్న హెలికాప్టర్ లోయలో పడిపోవడంతో ఆరుగురు ప్రయాణికులు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మరో మూడు హెలికాప్టర్ ప్రమాదాలు సంభవించినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. అయితే నెలన్నర వ్యవధిలోనే ఇన్ని హెలికాప్టర్ ప్రమాదాలు ఎందుకు జరిగాయి? దీనికి కారణాలేమిటి? అన్న ప్రశ్నలు ప్రతిఒక్కరిలో తలెత్తుతున్నాయి. ఆదివారం జరిగిన ప్రమాదానికి వాతావరణం హటాత్తుగా ప్రతికూలంగా మారడమే కారణమని తెలుస్తోంది. పైలట్ దట్టమైన పొగమంచు మధ్యలోకి వెళ్లి ఉండవచ్చని, ఎదురుగా ఏముందో కూడా కనిపించని స్థితిలో హెలికాప్టర్ కొండను ఢీకొని కూలిపోయి ఉంటుందని నిపుణులు అంటున్నారు. అయితే ప్రమాదం జరిగిన తీరు గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ ప్రమాదం తెల్లవారు జామున 5.17 గంటల సమయంలో జరిగింది. వాస్తవానికి కేదార్‌నాథ్‌లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉదయం 6 గంటలతర్వాతినుంచి సాయంత్రం వరకు మాత్రమే హెలికాప్టర్ సేవలకు అనుమతి ఉంది. దీనికి భిన్నంగా ఆర్యన్ ఏవియేషన్ లిమిటెడ్‌కు చెందిన హెలికాప్టర్ తెల్లవారుజామునే బయలుదేరడాన్ని గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థం అవుతుంది.

కేదార్‌నాథ్ ఆలయం హిమాలయ పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ వాతావరణం క్షణాల్లో మారిపోతూ ఉంటుంది. పైగా అంతా నిటారయిన కొండలు, లోయలతో కూడిన దట్టమైన అటవీ ప్రాంతం. అలాంటప్పుడు భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఉత్తరాఖండ్ ప్రభుత్వం హెలికాప్టర్ సేవలకు అనుమతించింది కానీ భద్రత విషయాలను పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించదు. కంట్రోల్ టవర్స్ కానీ, వాతావరణానికి సంబంధించి ముందస్తు సమాచారాన్ని అందించే ఏర్పాట్లు కానీ లేకపోవడంతో హెలికాప్టర్ ఆపరేటర్లు తమ ఇష్టానుసారం హెలికాప్టర్ సర్వీసులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదాయానికి ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రయాణికుల భద్రతను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హెలికాప్టర్ ప్రమాదం తర్వాత ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేసిన ప్రకటన సైతం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అత్యవసర సమావేశం నిర్వహించాక రెండు రోజులు పాటు కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలకోసం కఠినమైన నిబంధనావళిని (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)ను రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతేకాకుండా డిజిసిఎ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కూడా ఏవియేషన్ కంపెనీలను ఆదేశించారు. హెలికాప్టర్ సర్వీసులను క్రమబద్ధీకరించడంతో పాటుగా ఒక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు. ఇదంతా బాగానే ఉంది కానీ చార్‌ధామ్ యాత్రకోసం చాలా ఏళ్ల క్రితమే హెలికాప్టర్ సర్వీసులను ప్రారంభించిన రాష్ట్రప్రభుత్వం ఇంతకాలంగా ఈ అంశాలపై ఎందుకు దృష్టిపెట్టలేదనే ప్రశ్న ఎవరికైనా వస్తుంది. 2010లో హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభమయ్యాయి కానీ ఇప్పటివరకు భద్రత విషయాన్ని పెద్దగా ఎవరూ పట్టించుకున్నట్లు కనిపించదు. వాస్తవానికి కేదార్‌నాథ్ యాత్ర అత్యంత శ్రమతో కూడుకున్నది. గతంలో దుర్గమమైన పర్వత మార్గంలో కాలినడకన, వృద్ధులు, పిల్లలు లాంటి వారయితే గుర్రాల మీద ఆలయానికి చేరుకునే వారు. అయితే హెలికాప్టర్ సర్వీసును ప్రవేశపెట్టిన తర్వాత రోజు రోజుకు దానికి ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వ ఏజన్సీ ఐఆర్‌సిటిసితో పాటుగా పలు ప్రైవేటు ఏవియేషన్ కంపెనీలు హెలికాప్టర్ బుకింగ్‌తో పాటు సర్వీసులను కొనసాగిస్తున్నాయి. యాత్రికులు సైతం ఈ సర్వీసులకే ఎక్కువ మొగ్గు చూపుతుండడంతో ఏవియేషన్ కంపెనీల మధ్య అనారోగ్యకరమైన పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఏటా ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. ముఖ్యంగా ఈ ఏడాది కేవలం 40 రోజుల్లోనే అయిదు ప్రమాదాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో దాదాపు 280 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇంకా కళ్ల ముందు మెదులుతున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. దట్టమైన మంచు కారణంగా చార్‌ధామ్ యాత్రలో భాగమైన నాలుగు ఆలయాలను ఏడాదిలో ఆరు నెలల పాటు మూసి ఉంచుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పర్యాటకం ప్రధాన ఆదాయ వనరు కావడంతో ఈ యాత్ర కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ ఉంటుంది. దీంతో భక్తుల సంఖ్య కూడా ఇటీవలి కాలంలో బాగా పెరిగింది.

అదే ఇప్పుడు సమస్యలకు కారణమవుతోంది. ఆదాయంపై దృష్టిపెట్టిన ప్రభుత్వం అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపైన కూడా శ్రద్ధ చూపించాల్సి ఉంటుంది. వరస ప్రమాదాల తర్వాతనైనా రాష్ట్రప్రభుత్వం ఈ దిశగా దృష్టి సారించడం మంచి పరిణామమే. హెలికాప్టర్ సేవలపై నిఘాతో పాటుగా వాటి క్రమబద్ధీకరణ, వాతావరణంపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయడంలాంటి చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చు. ఎంతో శ్రమకు ఓర్చి చార్‌ధామ్ యాత్రకు వచ్చే భక్తులు క్షేమంగా, యాత్ర ముగించుకుని స్వస్థలాలకు చేరుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

# తెలుగు భాషకు ఖండవల్లి సేవ

తెలుగునాట తెలుగు భాష నేర్చుకోవడానికి అవకాశాలు మృగ్యమైన కాలంలో మాతృభాషపై మమకారంతో విద్యార్థులకు తెలుగు భాష నేర్చుకునే అవకాశం కల్పించడానికి ఆచార్య ఖండవల్లి లక్ష్మీ రంజనం చేసిన కృషి అనన్య సామాన్యం. సానుకూల దృక్పథంతో, అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలనా కాలంలో తెలుగు సాహిత్యానికి, చరిత్రకు ఖండవల్లి లక్ష్మీ రంజనం విశేష సేవలు అందించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆచార్యుడిగా పనిచేసిన ఆయన విద్యార్థుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు భాషకు ప్రముఖ స్థానం లభించడం వెనుక ఆయన విశేష కృషి దాగి ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రథమంగా ప్రాచ్య కళాశాలను, తెలుగు మీడియం సాయం కళాశాలను, ఒక సంగీత పాఠశాలను నెలకొల్పి, వాటికి విశాలమైన భవనాలు కట్టించారు. తన ఇంటిలోనే వేద పాఠశాలను 1980లో స్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని స్వయంగా బోధించారు. ఆంధ్ర రచయితల సంఘానికి 1957లో అధ్యక్షులై అనేక గ్రంథాలను ముద్రించారు. ఇంగ్లీషు, తెలుగు భాషలలో శరవేగంగా రాసేవారు. మద్రాసు మెయిల్, దక్కన్ క్రానికల్, భారతి, కృష్ణా, స్రవంతి మొదలైన పత్రికలలో అనేకమైన వ్యాసాలు ప్రకటించారు.ఖండవల్లి లక్ష్మీరంజనం ( మార్చి 1, 1908 – జూన్ 18, 1986) సుప్రసిద్ధ సాహిత్యవేత్త, పరిశోధకులు. ఆయన తూర్పు గోదావరి జిల్లా పెదపూడి గ్రామంలోని మాతామహులైన కోరాడ నరసింహాలు ఇంటిలో మార్చి 1, 1908 న జన్మించారు. సూర్యనారాయణ, సీతమ్మ తల్లిదండ్రులు. తండ్రి ఉద్యోగ రీత్యా వరంగల్లుకు రావడంతో ఆయన మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యలు మట్టెవాడలో, హనుమకొండ లోను పూర్తయ్యాయి. తరువాత ఉన్నత విద్యకై హైదరాబాదు చేరుకుని 1924లో నిజాం కళాశాలలో బీఏ సంస్కృతం చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. 1928లో నిజాం కళాశాలలో తెలుగు, సంస్కృతం, ప్రాచీన భారత చరిత్రలలో బి.ఎ. పట్టా పొందారు. తరువాత సిటీ కళాశాలలో అధ్యాపకులుగా చేరి 1936లో తెలుగు, సంస్కృతాలలో ఎం.ఎ. పరీక్షలో మద్రాసు ప్రెసిడెన్సీలో




సర్వ ప్రథములుగా ఉత్తీర్ణులయ్యారు. ఖండవల్లి 1936 నుంచే సాహిత్యసేవ ప్రారంభించారు. 'తెలుగుదుక్కి' శీర్షికతో వ్యాసాలు ప్రచురించారు. త్రివేణి లాంటి ఆంగ్ల పత్రికల్లో ఆధునిక కవిత్వం గురించి అనేక వ్యాసాలు రాశారు. 1936లో ఎంఏ (తెలుగు సంస్కృతం)లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు లెక్చరర్ గా చేరారు. రాయప్రోలు సుబ్బారావు పదవీ విరమణ చేశాక ఆచార్య (ప్రొఫెసర్) పీఠాన్ని అధిష్టించారు. ఖండవల్లికి విద్యార్థి దశ నుంచే ఆదిరాజు వీరభద్రరావు లాంటి పరిశోధకులతో, గోలకొండ పత్రికా సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి లాంటి ప్రజా సాహిత్య సేవకులతో, లోకనంది నారాయణ లాంటి సాహిత్య పోషకులతో పరిచయం ఏర్పడింది. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరి, తరువాత 1946లో ఆ శాఖకు అధ్యక్షులై, 1964లో పదవీ విరమణ చేశారు. ఆయన కృషి కారణంగా తెలంగాణలో 1956 నుంచి ప్రాచ్య భాషాధ్యయనంలో డిగ్రీ తరగతులు (బీఓఎల్) మొదలయ్యాయి. 1957 నుంచి ఓరియంటల్ కళాశాలలు సాయంకాలం పూట పనిచేసేలా ప్రారంభమయ్యాయి. ఇంగ్లీషు భాషా పరిచయం లేని పేదసాదా విద్యార్థులు ఈ కళాశాలల్లో చదివి, ఎంఏ తెలుగు, సంస్కృతం పట్టాలు పొంది కళాశాలల ఉపన్యాసకులు కాగలిగారు. 1966లో తెలుగు మాధ్యమంలో సాయం డిగ్రీ కళాశాలను స్థాపించారు. 1960లో హైదరాబాదులో వేద పాఠశాలను ప్రారంభించి, తాను కూడా తరగతులు తీసుకునేవారు. ఉస్మానియాలో ఆయన కాలంలో తెలుగు శాఖ బాగా అభివృద్ధి చెంది, తెలుగు ఎం.ఎ. చదివే విద్యార్థుల సంఖ్య పెరిగి, 1952 నుండి తెలుగులో పి.హెచ్.డి. పట్టాలకు పరిశోధన ప్రారంభమైంది. ఆయన రాసిన పుస్తకాల్లో ఆంధ్రుల చరిత్ర– సంస్కృతి, ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము, తెనుగుదుక్కి, లక్ష్మీరంజనం వ్యాసావళి, ఆంధ్రదేశ చరిత్ర భూగోళ సర్వస్వము మూడు సంపుటాలు, కాసె సర్వప్ప రాసిన సిద్దేశ్వర చరిత్రము, శ్రీనాథుని హరవిలాసము (పరిష్కరణ గ్రంథాలు) ప్రసిద్ధాలు. ఆయన ఆంధ్ర మహాభారతం పరిశోధన ప్రతిని ఎనిమిది సంపుటాలుగా తెలుగు శాఖ పక్షాన ప్రకటించారు. వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఒక విద్యాసంస్థను ప్రారంభించి బాల బాలికలకు వేరువేరుగా ఉన్నత పాఠశాలలను నెలకొల్పారు. కొమర్రాజు లక్ష్మణరావు... విజ్ఞాన సర్వస్వం ముద్రించడంలో ఖండవల్లి విశిష్టమైన కృషిచేశారు. ఆయన 'ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము' అనే చక్కని రచన చేశారు. సోదరుడు ఖండవల్లి బాలేందు శేఖరంతో కలిసి తెలుగులోను, ఇంగ్లీషులోను రచించిన 'ఆంధ్రుల చరిత్ర – సంస్కృతి' అమూల్యమైన గ్రంథం. హైదరాబాద్ లోని శ్రీకృష్ణదేవరాయ గాంధ్ర భాషా నిలయం కార్యదర్శిగా రెండేళ్లపాటు పనిచేశారు. పుస్తకాల సేకరణ, చందాల కోసం తెలంగాణ అంతటా పర్యటించారు. వర్ధంతులు, జయంతులు ఎన్నో జరిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ సభ్యులుగా పనిచేసి దాని విస్తరణకు విశేష కృషి చేశారు. 'నిజాం రాష్ట్ర గ్రంథాలయ సంఘం' కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులుగా 1964లో విశ్రాంతి తీసుకున్నాక, మరో 22 సంవత్సరాలు సాహిత్య సేవ చేసి, 1986, జూన్ 18న హైదరాబాద్‌లో మరణించారు. ఆయన స్థాపించిన ఆంధ్ర ప్రాచ్య కళాశాల ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రభుత్వ ప్రాచ్య కళాశాలగా అభివృద్ధి చెందింది. ఖండవల్లి శత జయంతి, కళాశాల స్వర్ణోత్సవాలు 2008లో హైదరాబాదులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక సంచికను ప్రచురించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# గండవరం జీవితం నాటక రంగానికి అంకితం

గండవరం సుబ్బరామిరెడ్డి (1937 – జూన్ 18, 2017) ప్రముఖ నాటక రచయిత, నటులు, దర్శకులు, నిర్వాహకులు, విమర్శకులు. ఆయన 1937 సంవత్సరంలో జానకమ్మ, బలరామిరెడ్డి దంపతులకు నెల్లూరు జిల్లా లోని గూడూరులో జన్మించారు.ఉన్నత పాఠశాల చదువు గూడూరులో పూర్తిచేసి, నెల్లూరు లోని వి.ఆర్.కాలేజీలో బి.ఏ పట్టభద్రులయ్యారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహాయ కార్యదర్శిగా పనిచేసి, 1995లో పదవీ విరమణ చేశారు. 1952నుండే రంగస్థలంతో అనుబంధం ఉంది. విద్యార్థిగా ఉన్నప్పుడే మమత అనే నాటిక రాసి స్కూలు వార్షికోత్సవాలలో ప్రదర్శింప చేసారు. నెల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో ఏది మార్గం అనే నాటిక రాసి ప్రదర్శింపచేసి, ఉత్తమ నిర్వహణ బహుమతి పొందారు. నాటక రచన, పాత్ర పోషణ, విమర్శ, పరిశోధన వీరి ప్రత్యేకతలు. మన ఊరు, శిఖరం కూలింది, వెంటాడే నీడలు అనే రంగస్థల నాటికలు, నీరు పల్లమెరుగు, చీమలు పెట్టిన పుట్టలు, నయనతార అనే రేడియో నాటకాలు రాశారు. వెలుగు పూలు అనే కార్యక్రమానికి 105 ఎపిసోడ్‌ల స్క్రిప్ట్ రాశారు. నాటకరంగం పై సుమారు 300 వ్యాసాలు వివిధ పత్రికలకు రాశారు. తెలుగు నాటకరంగం పైన, అటు పాశ్చాత్య నాటకరంగం పైన పరిశోధన చేసి ఆధునిక తెలుగు నాటకం అనే పుస్తకంగా 1860నుంచి 1985 వరకు వచ్చిన మార్పులు రాశారు. గ్లింప్సెస్ ఆఫ్ తెలుగు డ్రామా అనే పేరుతో ఇంగ్లీషులో తెలుగు నాటక రచయితల రచనలపైన గ్రంథం రచించారు. మూడు ప్రసిద్ధ నాటకాలు అయిన వరవిక్రయం, నిజం, గయోపాఖ్యానం పైన విమర్శనాత్మక గ్రంథాలు రాశారు. ఆంధ్రదేశంలోని తెలంగాణ, ఆంధ్రా రాయలసీమ జిల్లాలలోనే కాక రాష్ట్రేతర పరిషత్తుల్లో కూడా నిర్వహించిన ఎన్నో నాటక పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. అనేక ప్రతిష్మాత్మక పరిషత్ నాటకాలకు 77సార్లు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. అమెరికాలోని తెలుగు సంస్థ ఆటావారు 1998లో నిర్వహించిన ప్రపంచ నాటక రచన పోటీలకు కూడా న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. సుమారు మూడుసార్లు అమెరికాలో పర్యటించి అక్కడి రంగస్థల విశేషాలను గమనించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించిన గ్రంథానికి సంగ్రహ సంపాదకులుగా వ్యవహరించి నాటక విజ్ఞాన సర్వస్వం అనే గ్రంథాన్నినాటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఉత్తమ సాహితీ విమర్శకునిగా ఆరాధనా జవ్వాది ట్రస్ట్, లలిత కళాసమితి వారి ఉగాది పురస్కారం, విశేష నాటక రంగ కృషివలుడుగా నార్ల ఫౌండేషన్‌వారి పురస్కారం, అభినయ స్టేజ్ అవార్డ్ తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డులు పొందారు. జీవన సాఫల్య పురస్కారం (ప్రగతి కళామండలి, సత్తెనపల్లి– త్యాగరాయ గానసభ, హైదరాబాదు, 8 ఆగస్టు 2016 తదితర



అవార్డులు అందు కున్నారు. గూడూరులోని సాంస్కృతిక సమ్మేళనం, కాళిదాసు కళానికేతన్ లకు వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ సుమారు 50 సంవత్సరాలపాటు రాష్ట్రస్థాయి నాటక పోటీలు, సంగీత పోటీలు నిర్వహించారు.ఆయన 2017, జూన్ 18న హైదరాబాద్ లో మరణించారు

# సామాజిక చైతన్యానికి కలం పట్టిన మహాశిల్పి



రష్యా విప్లవ సాహిత్యానికి శిల్పి, కార్మిక వర్గపు మౌనమైన ధ్వనికి శబ్దరూపం ఇచ్చిన గొప్ప రచయిత మాక్సిం గోర్కీ. ఆయన అసలు పేరు అలెక్సీ మక్సిమోవిచ్ పేష్కోవ్. 1868 మార్చి 28న నీజ్‌నీ నోవ్గొరోడ్ పట్టణంలో జన్మించిన గోర్కీ, 1936 జూన్ 18న మాస్కోలో మరణించాడు. తన రచనల ద్వారా సామాజిక వాస్తవికతకు స్థాపకుడిగా నిలిచిన గోర్కీ, అంతర్జాతీయ స్థాయిలో సాహిత్యానికి, విప్లవాలకు ఒక ధ్రువ తారగా మారాడు. బాల్యం నుంచి ఎదురైన కష్టాలే అయన రచనా శక్తికి మూల పునాది. తల్లిదండ్రులను చిన్న వయసులో కోల్పోయి అనాథుడిగా మిగిలిన గోర్కీ, ఎన్నో కష్టాలు తలపడి, వివిధ పని వర్గాల్లో పనిచేస్తూ జీవితాన్ని అనుభవించాడు. యాచకుడిగా, ముద్రణ కార్మికుడిగా, నౌకల్లో సహాయకుడిగా ఎన్నో జీవన పాత్రలు పోషిస్తూ, సమాజంలోని అట్టడుగు వర్గాల జీవితాన్ని దగ్గరగా గమనించాడు. ఇదే అనుభవ సంపత్తి అతని రచనలకు జీవన వివేకాన్ని అందించింది. 1892లో "మకార్ చుద్రా" కథతో రచనా ప్రస్థానాన్ని ప్రారంభించిన గోర్కీ, అనంతరం అనేక నవలలు, నాటకాలు, కథలు,

వ్యాసాలు రచించాడు. వాటిలో ముఖ్యమైనవి ం "అమ్మ" (1906), "నా బాల్యం", "నా విశ్వవిద్యాలయాలు", "ది లోయర్ డెప్త్స్", తదితర రచనలు. "అమ్మ" నవల ప్రపంచ విప్లవ సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన కావ్యం. ఒక కార్మికుడి తల్లి, తన కొడుకు విప్లవ మార్గంలో పయనించడాన్ని చూసి, తానూ ఆ ఉద్యమంలో భాగమవడం అనే ఇతివృత్తం ద్వారా విప్లవ భావజాలాన్ని గుండెల్లో నాటుతుంది. ఈ నవల లెనిన్ చేత మెచ్చుకో బడింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక భాషల్లో అనువాదమై, తెలుగులోనూ విస్తృత ప్రచారం పొందింది. The Lower Depths నాటకంలో గోర్కీ, పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న వర్గాల జీవితాన్ని నిర్మొహమాటంగా చిత్రించాడు. మానవ అశక్తి, ఆశ, నిరాశలను గాఢంగా దర్శించిన ఈ నాటకం, తాత్వికతకు చేరువైన వాస్తవిక చిత్రణగా నిలుస్తుంది. "నా బాల్యం", "నా విశ్వవిద్యాలయాలు" వంటి స్వీయ చరిత్రాత్మక రచనలు గోర్కీ జీవితాన్ని అక్షర రూపంలో చెరిపి వేయకుండా నిలిపే ప్రయత్నంగా పేర్కొనవచ్చు. రచయిత గానే కాక, రాజకీయ చింతన కారుడిగా గోర్కీ ప్రభావం విశేషం. సోషలిస్ట్ భావజాలాన్ని సమర్థించిన గోర్కీ, బోల్షెవిక్ విప్లవానికి మద్దతు తెలిపాడు. లెనిన్‌తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నా, కొంతకాలం స్టాలిన్ విధానాలను విమర్శించాడు. కానీ తరువాత అధికారంతో మెలగడం ప్రారంభించాడు. ఈ మార్పు ఆయన వ్యాపకమైన విప్లవ ఆత్మ చింతనకు సంకేతంగా మారింది. గోర్కీ రచనలు కాలాతీతమైన సామాజిక సందేశాల ప్రతి రూపాలు. వాస్తవికత, మానవతా స్పర్శ, శ్రమ జీవుల జీవన పోరాటాలే ఆయన సాహిత్య శైలికి మూలాధారాలు. సోవియట్ యూనియన్‌లో ఆయన పేరు మీద నగరాలు, వర్సిటీలు, సంస్థలు స్థాపించ బడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా విప్లవ కారులకు, సామాజిక సంస్కర్తలకు ఆయన రచనలు ప్రేరణగా నిలిచాయి. గోర్కీ జీవితం మనకు ఒక మూల సందేశాన్ని అందిస్తుంది ం సాహిత్యం వినోదానికి మాత్రమే కాదు, సమాజాన్ని మేల్కొలిపే శక్తిగా నిలవాలన్నది నిజమైన రచయిత ధర్మం. దుఃఖాల దారుల్లో నడిచి వెలుగుకు దారిచూపిన ఆయన జీవితమే ఈ ధర్మానికి ప్రత్యక్ష సాక్ష్యం. అన్యాయానికి ఎదిరించిన కళాన్ని, సమాజ మార్పుకు శబ్దాన్ని అందించిన కలాన్ని గోర్కీ కలం మలిచింది. అలాంటి కలం నుంచి జారిన ప్రతి అక్షరం ం సమాజపు మార్పు కోసం శ్రమజీవుల గుండె చప్పుళ్ళ ప్రతిధ్వనిగా మారింది. మాక్సిం గోర్కీ రచనలు యుగయుగాలకూ సామాజిక సమరానికి శబ్దరూపంగా నిలుస్తాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఉల్లాస, ఉపశమన ఆనంద వేదికలు - పిక్నిక్‌లు

'పిక్నిక్' అనే పదానికి మూలం 'పిక్–నిక్' అనబడే ఫ్రెంచ్ పదం నుంచి వచ్చిందని, దీని అర్థం ఒక్కొక్కరు ఒక్కో వంటను తీసుకొని వచ్చి అందరూ కలిసి ఆనందంగా రుచు చూసే సంబరం అని తెలుసుకోవాలి. కాలక్రమంలో పిక్నిక్ అనే ఆచారం ఆనందానికి, యాంత్రిక జీవనం నుంచి ఉపశమనానికి, సన్నిహితులతో కలిసి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ బయటి ప్రదేశాల్లో భోజనాలు చేయడానికి వేదికగా బహుళ ప్రచారం పొందింది. దీనినే మనం వనభోజనాల పేరుతో ఊరు వాడ ఏడాదికోసారి తప్పకుండా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. వేగవంతమైన నిత్య జీవన విధానం నుంచి కొన్ని గంటలు ఆహ్లాదకర బహిరంగ ప్రదేశాలకు వచ్చి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు అందరూ ఏదోఒక అందాల ప్రకృతి ప్రదేశాలకు వెళ్లి అందరూ కలిసి ఆడుతూ, పాడుతూ, సరదాగా గడుపుతూ, భోజనాలు చేస్తూ రోజంతా సంతోషాల విందులను అనుభవిస్తూ ఘనంగా జరుపుకునే పండుగ లాంటిదని పిక్నిక్.

అంతర్జాతీయ పిక్నిక్ దినోత్సవం:

పిక్నిక్ అనే వేడుకలో చిన్న లేదా పెద్ద సమూహం పాల్గొన వచ్చు. ఆత్మీయులతో కలిసి సరదాగా గడపుతూ కలిసి భోజనాలు చేస్తూ, మానసిక ఉల్లాసం, శారీరక విశ్రాంతి పొందడం, వినోదాల విందు ఆరగించడం, ప్రకృతి అందాలను అనుభవిస్తూ, మానవ సంబంధాలు బలపడడం, ప్రకృతికి కృతజ్ఞతలు తెలపడం, సంస్కృతుల వినిమయం జరగడం, కుటుంబ అంతా ఒక రోజు స్వేచ్ఛగా గడపడం లాంటి ప్రయోజనాలను పిక్నిక్‌లు కలిగిన ఉన్నాయి. బహుళ ప్రయోజనాలు కలిగిన పిక్నిక్ ఆచారాలను ప్రోత్సహించడానికి ప్రతి ఏట 18 జూన్‌న "అంతర్జాత పిక్నిక్ దినోత్సవం (ఇంటర్నేషనల్ పిక్నిక్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది.

కనీసం ఏడాదికి ఒకసారి కుటుంబాలు, ఆత్మీయులతో కలిసి పిక్నిక్ వెళ్లడం అలవాటుగా మార్చుకోవాలి, ఆత్మీయుల మనసుకు మరింత దగ్గరకు చేరాలి. మంచి రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదిస్తూ, సహజ ప్రకృతి అందాలను వీక్షిస్తూ, తిరిగి మానసికంగా / శారీరకంగా రీచార్జ్ అవుతూ జీవితాలను సుసంపన్నం చేసుకుందాం, అన్ని ఆచారాలను పాటిస్తూ ఆనందతాండవం ఆడుదాం, అద్భుత జ్ఞాపకాలను మనో ఆల్బమ్‌లో శాశ్వతంగా దాచుకుందాం.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# సీసీ రోడ్ పనులను ప్రారంభించిన కోలన్ వీరేందర్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, జూన్ 17,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ సాయిహనురాగ్ కాలనీ రోడ్డున 7%గూ 7దీ% లో సీసీ రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు దాదాపు రూ. 35 లక్షల నిధులను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ద్వారా మంజూరు చేయించి సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి కోలన్ హన్మంత్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ కోలన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ 18వ డివిజన్ అధ్యక్షులు రాజేందర్, యూత్ ప్రెసిడెంట్ జీతూ, సేవ సమితి ప్రెసిడెంట్ షెబ్బీర్, హనుమంతు రోడ్7 వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, దుర్గా శ్రీనివాస్, జితేందర్ రెడ్డి, కావ్య అవెన్యూ ప్రెసిడెంట్ శ్రీకాంత్, భారత్, శ్రీనివాస్ రెడ్డి,రామకృష్ణ, సంపత్ రెడ్డీ రమేష్ కుమార్, అరుణ్ చౌదరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వానికి పెను భారమైన పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రగతి కోసం పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో అమలవుతాయని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.



మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా. జూన్ 17(వుదయం ప్రతినిధి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని షామీర్పేట్ మండలంలోని ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ లో మంగళవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లతో కలిసి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఛీఫ్ విప్ మాట్లాడుతూ ఆర్థిక భారం ఉన్న పేదల సంక్షేమం విడువమని, ఇచ్చిన హామీలను పక్కాగా నెరవేరుస్తామని అన్నారు. అన్ని పార్టీలకతీతంగా ఎంతో పెద్దఎత్తున ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు హాజరు కావడంఈ కార్యక్రమాన్ని పండుగగా చేసుకోవడం ఎంతో హర్షనీయమన్నారు. జిల్లాలో మొత్తం 805 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 5 లక్షల 93 వేల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఛీఫ్ విప్ పంపిణీ చేసారు. మేడ్చల్ మండలంలో 139 లబ్ధిదారులకు రూ. 1,39,16,124/–, శామీర్ పేట్ మండలంలో 71 మంది లబ్దిదారులకు రూ.71,08,236/–. మూడుచింతలపల్లి మండలంలో 27 మంది లబ్దిదారులకు గాను రూ.27,03,132/–, కీసర మండలంలోని 136 మంది లబ్దిదారులకు రూ.1,36,15,776/–, కాప్రా జవహార్ నగర్ మండలానికి గాను 81 మంది లబ్దిదారులకు రూ.81,09,396/–, ఘట్కేసర్ మండలంలో 131 మంది లబ్దిదారులకు రూ.1,31,15,196/–, మేడ్ పల్లి మండలానికి గాను 220 మంది లబ్దిదారులకు రూ. 2,20,25,520/–ల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి మేడ్చల్ జిల్లా కళాకారులు ప్రభుత్వ పథకాలపై పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, ఘట్కేసర్ తహసీల్దారు రజిని, కీసర తహసీల్దారు అశోక్, మూడుచింతపల్లి తహసీల్దారు నర్సింహారెడ్డి, కాప్రా తహసీల్దారు సుచరిత, మేడ్పల్లి తహసీల్దారు హాసీన, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అంధుల పాఠశాలలో అడ్మిషన్ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**కరీంనగర్ ప్రభుత్వ అంధుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్**

మంచిర్యాల జిల్లా జూన్ 17(వుదయం ప్రతినిధి): ప్రభుత్వం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నడపబడుతున్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని కరీంనగర్ ప్రభుత్వ అంధుల రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నుండి 5 వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమం, 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు తెలుగు మాధ్యమాలలో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు.

ఈ పాఠశాలలో విద్య, భోజన, వసతి ఉచితంగా అందించబడుతుందని, విద్యతో పాటు ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో రూపొందించిన కంప్యూటర్ శిక్షణలో, వివిధ కళల్లో శిక్షణ అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థుల వయసు 6–14 సం.ల మధ్య వయస్సు కలిగి ఉండి, జిల్లా మెడికల్ బోర్డు చే జారీ చేయబడిన సదరం సర్టిఫికెట్ 40శాతం నుండి 100 శాతం అంధత్వం కలిగిన బాలబాలికలు అర్హులని తెలిపారు. కరీంనగర్ జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన అంధ బాలబాలికలను వారి తల్లిదండ్రులు, ఆ గ్రామాల్లోని ఉపాధ్యాయులు, సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, స్వచ్ఛంధ సంస్థలు కరీంనగర్ లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు.

ఇతర వివరాలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా, మల్కాపూర్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో సంప్రదించవచ్చని, 9440550345, 9701190124, 9700457939, 9440338424 నంబర్లలో సదరం, ఆధార్ కార్డు, యు.డి.ఐ.డి. కార్డులు, వివరాలు పంపించాలని తెలిపారు .

# కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు దేశానికే ఆదర్శం

**మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి**



రాయపర్తి జూన్ 17 ( వుదయం ప్రతినిధి)మండలం, మహబూబ్ నగర్ గ్రామంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో మహబూబ్ నగర్ గ్రామ ఎంపీటీసీ కోఆర్డినేటర్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వల్లపు కుమార్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని నమ్మేవారు ఎవ్వరు లేరని,కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు దేశానికి ఆదర్శమని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు, ప్రభుత్వం అందిస్తున్న పథకాల పట్ల ప్రజలకు పార్టీ కార్యకర్తలు నాయకులు అవగాహన కల్పించాలని,ఎన్నికలు ఏదైనా విజయం కాంగ్రెస్ పార్టీదే అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్ , పెండ్లి మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఇల్లందుల భగవాన్, ఇల్లందుల పైడి, సత్తుపల్లి ం ా జు , స్థానికనాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వపాఠశాలవిద్యార్థులకు ఉపాధ్యాయుడు భరత్ కుమార్ స్కూల్ బ్యాగులు డైరీలు బహుకరణ...

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి**



పర్వతగిరి, జూన్ 17(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సోమారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ బ్యాగులు , విద్యార్థుల డైరీలుసోమారం ప్రాధమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు భరత్ కుమార్ స్కూల్ బ్యాగులు, విద్యార్థులకు డైరీలు ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బహుకరణ చేసారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్.పీ.హెచ్.ఎస్.కొంకపాక కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు భిక్షపతి అతిథిగా హాజరైనారు .ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అంగన్వాడీలు,గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు...



కుత్బుల్లాపూర్, జూన్ 17,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు వారి రక్తన్ని దానం చేశారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కారించి పూల బొకేలు, మొక్కలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్దవంగర, జూన్ 17(వుదయం ప్రతినిధి ): మండలంలోని అవుతాపురం, పోచంపల్లి, గంట్లకుంట, కాన్వాయిగూడెం, కొరిపల్లి, వడ్డెకొత్తపల్లి, పెద్దవంగర, ఉప్పెరగూడెం, పోచారం, బొమ్మకల్, చిట్యాల గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో రూ. 1.12 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను శంకుస్థాపన చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి . మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి గ్రామంలోనూ త్వరితగతిన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. పెద్దవంగర మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం చేయూత ఇస్తుందని అన్నారు. ప్రజాసంక్షేమం కోసం ఎల్లవేళలా పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



అనంతరం ఇటీవల టిప్పర్ ఢీకొని మృతి చెందిన జాటోత్ ఇందుమతి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్, ఏఈ దయాకర్, మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, మండల నాయకులు రంగు మురళి, పొడిశెట్టి సైదులు, బానోత్ సీతారాం, బానోత్ గోపాల్, ముత్యాల పూర్ణచందర్, దాసరి శ్రీనివాస్, తోటకూరి శ్రీనివాస్, ముత్తినేని శ్రీనివాస్, బొమ్మెరబోయిన రాజు, బీసు హరికృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకుల సమ్మయ్య, చిలుక దేవేంద్ర, గద్దల ఉప్పలయ్య, వెంకన్న, రవి, ఉపేందర్, నరేష్ సోమేశ్వర్, సంపత్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి పదివేల రూపాయల విరాళం యువ నాయకుడు మొక్తాల రమేష్



వెల్దండ జూన్ 17 (వు దయం ప్రతినిధి) ఉమ్మడి పాత కుప్పగండ్ల గ్రామ పంచాయతీలోని మర్రిగుంత తాండలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి కుప్పగండ్ల గ్రామ యువ నాయకుడు మొక్తాల రమేష్ 10,000 రూపాయల విరాళం చెక్కు రూపంలో మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు దేశం గోపాల్ రెడ్డి తలసాని వెంకట్ రెడ్డి , నారకట్ల రమేష్ , జల్లెళ్ల శ్రీధర్ . దేరంగుల జంగయ్య , ఫూల్ సింగ్ , చందు లాల్ , చందర్ , దేశ్య , విజేష్ , పాండు , శంకర్ , రాజు , నర్య లు పాల్గొన్నారు

# ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలను తొలగించిన సుగుణక్క

ఆదిలాబాద్, జూన్ 17(వుదయం ప్రతినిధి): ప్రతీ ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల ప్రాంతాలో మంగళవారం పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. నివాస పరిసరాలను, ప్రభుత్వ కార్యాలయాలను కూడా వర్షాకాలంలో పిచ్చి మొక్కలు పెరగకుండా, మురికి నీరు చేరకుండా చూసుకోవాలని సూచించారు. నీటి నిల్వతో ఈగలు, దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వస్తున్నాయన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఆదిలాబాద్ కలెక్టర్

బోథ్, జూన్ 17(వుదయం ప్రతినిధి):ఇంద్రవెల్లి మండలం పిట్టబొంగరంలో ఇంద్రవెల్లి అమరవీరులకు, ఇతర లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ యువరాజ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఇంటి నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంద్రమ్మ ఇల్లు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.


# సివిల్ సర్వీసెస్ పరీక్షల అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్ధతిన ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్**

మంచిర్యాల జిల్లా జూన్ 17(వుదయం ప్రతినిధి): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ) 2025 కొరకు షెడ్యూల్ తెగలు, షెడ్యూల్డ్ కులములు, వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ లో గల గిరిజన ఐ. ఎ. ఎస్. స్టడీ సర్కిల్ లో రెసిడెన్షియల్ పద్ధతిన ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులను ఆబ్జెక్టివ్ టైపు, ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయలకు మించి ఉండరాదని తెలిపారు. అభ్యర్థులు జూలై 4, 2025 తేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తు, సూచనల కొరకు http://studycircle.cgg.gov.in, http://wd.telangana.gov.in వెబ్ సైట్ లలో సంప్రదించవచ్చని, వివరాలకు పని దినములలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు 6281766534 నంబర్ లు సంప్రదించవచ్చని, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రేజర్ల మంచినీళ్ళ కుంట దర్జాగా కబ్జా..

## కుంట కబ్జా పై కలెక్టర్కు ఫిర్యాదు.




సత్తుపల్లి జూన్ 17 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో మంచినీళ్ళ కుంట సుమారు 5 ఎకరాలు ఉందని, కొంతమంది వ్యక్తులు చెరువులో మట్టి పోసి కబ్జా చేశారని, ఒకప్పటి కాలంలో ఆ కుంట రేజర్ల ప్రజలకు దాహార్తి తీర్చేదని , అంతేకాకుండా భూగర్భ జలాల పెరుగుదలకు ఉపయోగపడేదని, కబ్జా వాళ్ళ పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. మంచినీళ్ల కుంట ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారని, మండల స్థాయి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవట్లేదని, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కుంటను కబ్జా చేసిన సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మరియు కుంటను పూర్వ స్థితికి తీసుకురావాలని కోరుతూ రేజర్ల గ్రామానికి చెందిన పి అప్పిరెడ్డి జి కేశవరెడ్డి

చింతల వెంకటరామిరెడ్డి దేశి రెడ్డి నాగిరెడ్డి పి శ్రీనివాస్ రెడ్డి జి ప్రతాపరెడ్డి సుబ్బారెడ్డి చింతల కోటిరెడ్డి వి నాగ లింగా చారి, బి కేశవరెడ్డి రంగారెడ్డి తదితరులు కలెక్టర్కు , ఇరిగేషన్ కార్యనిర్వహణ ఇంజనీరు శాఖ ఖమ్మం జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.

# పర్వతగిరి తహసీల్దార్ కార్యాలయం లో భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకోండి.

**తహసీల్దార్ టి వెంకటస్వామి..**



పర్వతగిరి జూన్ 17 ( వృదయం ప్రతినిధి): రైతులు తమ భూ సమస్యలపై రేపు జూన్ 18 4.00 గంటల వరకు స్థానిక తహసిల్దారు కార్యాలయంలో భూ భారతి డెస్క్ లు ఏర్పాటు చేయనైనదని దరఖాస్తులు చేసుకోవచ్చని పర్వతగిరి మండల తహసిల్దార్ టీ. వెంకటస్వామి తెలిపారు ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలపై భూభారతి గ్రామసభలలో రైతులు అనివార్య కారణముల వలన దరఖాస్తు చేయని రైతులకు ప్రభుత్వం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పర్వతగిరి మండలంలో జూన్ 3 వ తేది నుండి చివరగా పర్వతగిరి మండల కేంద్రంలో 16 వ తేదీ 17 తేదీలలో రెండు రోజులు వరకు భూ భారతి గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామసభలలో గానీ స్థానిక కార్యాలయం వద్ద గాని రైతుల నుంచి .4,575 నాలుగువేల ఐదు వందల డెబ్బై ఐదు దరఖాస్తులు వచ్చాయన్నారు ప్రభుత్వ ఆదేశానుసారంగా వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ హారతి ఆర్ఐ కాస్నా నాయక్, భారతి, సీనియర్,జూనియర్ అసిస్టెంట్స్ ,రికార్డ్ అసిస్టెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

**విలేకరుల సమావేశం.**



ధర్మసాగర్ జూన్ 17 ( వృదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఒక్కసారి కూడా జై తెలంగాణ అనని సీఎం రాష్ట్రానికి చేసింది శూన్యం ?420 హామీలు ఆరు గ్యారంటీలు హుష్ కాకి అయిపోయాయి.హామీలు నెరవేరుస్తానని తేదీలు పెట్టిండు దేవుళ్ళ మీద ఒట్లు పెట్టిండు ఆ దేవుళ్ళకు కోపం వచ్చింది, రేవంత్ రెడ్డి ఏది ముట్టుకున్నా అది అట్టర్ ఫ్లాప్ అయిపోతుంది. హైడ్రా అరాచకంతో 3000 కోట్ల ఆస్తి నష్టాన్ని కలిగించి రియల్ ఎస్టేట్ పడిపోయేలా చేశారు, లగచర్ల రైతులపై నిరంకశపాలన చేసి తీవ్ర ఇబ్బందులు పెట్టారు..ఎస్ఎల్బీసీ ద్వారా 8 మందిని పొట్టన పెట్టుకొని ఇప్పటికీ శవాలు దొరకడం లేదు,భారీ వర్షాలకు ఖమ్మంలోని పెద్ద వాగు కొట్టుకుపోయింది దాన్ని బాగు చేసే పరిస్థితులు లేదు,ప్రాజెక్టలను గాలికి వదిలేసారు.మీరు బ్యాంకుకెళ్ళి రుణాలు తెచ్చుకోండి నేను రాగానే రుణమాఫీ చేస్తానని కనీసం 40 శాతం కూడా రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు ఇక రైతు భరోసా అయితే చెప్పనవసరం లేదు యాసంగి రైతు భరోసా ఎగబెట్టి పోయినసారి రైతుబంధు కేవలం మూడు ఎకరాల వరకు వేసి ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు మొత్తం పూర్తి చేస్తారని దొంగ హామీలు ఇస్తున్నారు అయినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. పండుగల ఉన్న వ్యవసాయాన్ని దండగలా మార్చాడు. ఇంటి ఇల్లాలకి 2500 అన్నాడు అది దిక్కు లేదు కాలేజీ బిడ్డకు స్కూటీ కాకులు ఎత్తుకుపోయాయి.. ఆసరా పెన్షన్ 2000 నుంచి 4000 చేస్తా అన్నాడు వారి ఆశలను అడియాశలు చేశారు. వికలాంగులకు 6000 అన్నాడు ఇచ్చిన మాట తప్పడు...నిరుద్యోగ భృతి 4 వేలు అన్నాడు సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలన్నాడు,యువతను మోసం చేశాడు. రేవంత్ రెడ్డి పట్టపగలు 50 లక్షలు బ్యాగుతో రెడ్ హ్యాండెడ్ గా దొరికి నెల రోజులు జైల్లో ఉన్నందుకు ప్రతీకారంగా కేసిఆర్ ని గాని కేటీఆర్ ని గాని హరీష్ రావు ని గాని జైల్లో పెట్టాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు.....అందుకే ఇప్పటివరకు ప్రశ్నించే గొంతు కేటీఆర్ గారి పై 17 నెలల కాలంలో 14 అక్రమ కేసులు పెట్టాడు,కాళేశ్వరం కమిషన్ పేరుతో మొన్ననే కెసిఆర్ గారిని హరీష్ రావు గారిని విచారించడం జరిగింది.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కడియం శ్రీహరి అనుసరులు డబ్బులు వసూలు చేసి ఇల్లు ఉన్న వారికే మళ్ళీ ఇల్లు ఇచ్చే పనులు జరుగుతున్నాయి ,స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి అనుచరుల భూకబ్జాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి మొన్ననే శివునిపల్లిలో ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి ఇతరులకు అమ్మే కార్యక్రమం కూడా జరిగింది. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధపడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం 17 నెలలుగా ఏ గ్రామానికి చేసింది ఏమీ లేదు... గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పల్లెను ఎంతో అభివృద్ధి చేసింది..కాబట్టి గ్రామ గ్రామానికి వెళ్లి ఓట్లు అడిగే హక్కు కేవలం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉంది. ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి వెళ్లి గొప్పగా పని చేసి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో గులాబీ జెండా ఎగరెలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుకుంటున్నాను.

# ఊర్కొండలో 236 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ

-పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
-ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ, గ్రామ అభివృద్ధికి నూతన దిక్సూచి
-ఊర్కొండ మండలానికి ?15 కోట్ల సిసి రోడ్ల నిధులు ఎమ్మెల్యే ప్రకటన



ఉర్కొండన్యూస్ 17 ఉదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు మండల కేంద్రంలో జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుద్ రెడ్డి నేడు ఊర్కొండ మండలంలో పర్యటించి, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 236 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లను అధికారుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం %-% పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఇలాంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి నాణ్యతతో కూడిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. మునుపటి బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామంటూ పేదలను మోసం చేసిందని విమర్శించారు. ఊర్కొండ మండలానికి ఇప్పటివరకు 15 కోట్ల రూపాయల విలువైన సిసి రోడ్ల పనులకు నిధులు కేటాయించామని గుర్తు చేశారు. త్వరలోనే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కలుసి ఊర్కొండ మండలానికి ఇంటిగ్రేటెడ్ భవనం మంజూరు చేయించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కారానికి భూభారతి రైతులకు వరం..

**మండల తహసిల్దార్ ఎం శ్రీనివాసులు**



రాయపర్తి జూన్ 17 (వృదయం ప్రతినిధి): భూ సమస్యలను పరిష్కారానికి భూభారతి రైతులకు వరం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రైతులకు భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందనిమండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సు లు తహసిల్దార్ ఎం శ్రీనివాస్ , డిప్యూటీ తాసిల్దార్ జి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు. రైతులు ఎదుర్కొంటున్న పట్టాదారు పాస్ పుస్తకాల ఇతర సమస్యల పరిష్కారం కోసం చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి లు కొయ్యాడ చంద్రమోహన్, టి సంధ్యారాణి, మండల సర్వేర్ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దొంగ వేషాలు మానుకో

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**



పర్వతగిరి, జూన్ 17( వృదయం ప్రతినిధి): మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కేటీఆర్ మీద కేసు అంటే ప్రశ్నించే గొంతు మీద కుట్ర జరుగుతున్నదని పత్రికా ప్రకటనలో తెలిపారు. కేటీఆర్ మీ ప్రభుత్వాన్ని బట్టలిప్పిండు మీ అన్యాయాలను ప్రశ్నించాడు మీ మోసాలను ఎండగట్టాడుఅందుకే ఆయన మీద పగపట్టి కక్ష్య కట్టి కేసుల పేరిట కుట్ర చేస్తున్నాడు రేవంత్ రెడ్డిడైవర్షన్ పాలిటిక్స్ కోసం కేసులు, విచారణ, అరెస్టులు అంటూ రేవంత్ ఆడుతున్న డ్రామాకు, తాటాకుచప్పుళ్ళకి భయపడేవారు ఎవరు లేరు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం పోరాడుతూనే ఉంటామని పరిపాలన చేతగాని వాడు అభివృద్ధి సంక్షేమం చెయ్యలేనివాడు కుట్రలు కుతంత్రాలు చేస్తాడు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు వ్యతిరేకత ఉన్నారని ప్రజల యొక్క ఆలోచన మళ్లించడానికి రోజుకో కొత్త అబద్ధాల ప్రచారాలతోటి పని చేసిన వారిపై ఈ కేసు ఆ కేసు అని కాలం గడుపుతున్నారు.ప్రజలు అన్నీ మనిస్తున్నారు.తరిమికొడతారు తస్మా జాగ్రత్త అని హెచ్చరించారు.

# ఘనంగా ఎల్లమ్మ దేవత జాతర ఉత్సవాలు



మరికల్ జూన్ 17 ( వృదయం ప్రతినిధి): మండల కేంద్ర పరిధిలోని తీలేరు గ్రామంలో మంగళవారం ఘనంగా ఎల్లమ్మ దేవత జాతర ఉత్సవాలు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పేట డిసిసి జిల్లా అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులుపాల్గొన్నారు ఎల్లమ్మ దేవతకు జల్ది బింద ఊరేగింపు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా ఎల్లమ్మ జాతర పాలనుజరుపుకున్నారు అమ్మ తల్లి చల్లగా చూడాలని గ్రామస్తులు మొక్కుబడి తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవంత్ అమ్మ అశోక్ తిరుపతమ్మ తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రధాని మోడీ 11 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు.



మధిర జూన్ 17 (వృదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో 11 సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సూచనతో ఖమ్మం జిల్లా మధిర మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో ఆత్కూరులో 195 వ బూత్ లో,దెందుకూరులో హైస్కూల్లో 207,208 బూత్ లలో మొక్కలు నాటడం జరిగింది.11 సంవత్సరాల మోడీ పాలనలో దేశం అభివృద్ధి చెందుతున్న విధానం వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర కంటెస్టెంట్ అభ్యర్థి పెరుమాళ్ళపల్లి విజయరాజు,బూతు అధ్యక్షురాలు పెరుమాళ్ళపల్లి పావని,దోర్నాల ఆదిలక్ష్మి,జిల్లా కార్యదర్శిచిలువేరు సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యులుకుంచం కృష్ణారావు, దోర్నాల దినకర్ బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి అండగా ఎస్ ఆర్ ఆర ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి జూన్ 17( వృదయం ప్రతినిధి ):తొర్రూర్ మండలం సోమారం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన మునిగేటి ప్రమీల ఇటీవల అనారోగ్యం తో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించినారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి గాడిపెల్లి రాములు, గాడి పెల్లి యాకయ్య, గాడిపెల్లి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు..

# ఈనెల 18న జాబ్ మేళా

నాగర్ కర్నూల్ జూన్ 17(వృదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని నేషనల్ ఐటీఐ కళాశాలలో ఈనెల 18వ తేదీన జిల్లా ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి బి.రాఘవేందర్ సింగ్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి పాస్/ఫెయిల్ ఆ పైన చదివిన 18 నుంచి 30 ఏళ్లలోపు నిరుద్యోగులు అర్హులని పేర్కొన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# ప్రమాద హెచ్చరిక సూచికల ఫ్లెక్సీలు ఏర్పాటు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 17(వృదయం ప్రతినిధి) మేడిగడ్డ బ్యారేజ్ వద్ద అంబటిపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది మంగళవారం ప్రమాద హెచ్చరిక సూచికల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని మెడిగడ్డ బ్యారేజ్ వద్ద ఇటీవల జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ప్రమాదాలు పురాణావృతం కాకుండా ముందస్తుగా రాబోయే రోజులు వర్షాకాలం ఉన్నందున వర్షాల ప్రభావంతో వరదలు ఎక్కువ ఉంటాయి కావున ప్రయాణికులు సందర్శకులు సెల్ఫీలు వీడియోలు తీసుకునేవారు వరద ప్రవాహ ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని అంబటిపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు మేడిగడ్డ బ్యారేజీ వర్షా కాలం గోదావరి అధిక ప్రభావంతో ప్రవహిస్తుంది దాంతో పెద్దంపేట వాగు వరద పెరిగి రాకపోకలకు ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతంలో కూడా సందర్శకులు ప్రయాణికులు సెల్ఫీలు వీడియోలు తీసుకోకుండా అ ప్రాంతంలో ప్రమాద హెచ్చరిక తెలియజేస్తూ ఫ్లెక్సీలను పెట్టారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, కరోబార్ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ సత్తా చాటాలి : మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు



మధిర జూన్ 17 (వృదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కసరత్తు ప్రారంభించిందని అతి త్వరలో ఎన్నికలు నిర్వహించే సూచనలు కనిపిస్తున్నాయని కార్యకర్తలు నాయకులు గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి వాటిపై పోరాటాలు నిర్వహించాలని స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ సత్తా చాటాలని పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనము నందు నల్లమోతు హనుమంతరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ ఎన్నికల హామీలో అమలుపరుస్తానన్న ఆరు గ్యారెంటీల అమలు కొరకు,గ్రామాలలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో నిత్యం సంబంధాలు కలిగి పనిచేయాలని అన్నారు. పోరాటాలు చేయకుండా ఏమీ సాధించలేమని వర్గ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. క్షేత్రస్థాయిలో వర్గ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రైతు భరోసా డబ్బులను రైతుల అకౌంట్ లో జమ చేస్తుందని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షకప్రజావ్యతిరేక విధానాల అవలంబిస్తుందని కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా పనిచేస్తుందని అన్నారు. జూలై 9 వ తారీఖున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, మండల కమిటీ సభ్యులు సగుర్తి సంజీవరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, షేక్ లాల, దూదిగం బసవయ్య, జార్జి టెన్నిషన్, నాగులవంచ వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దెందుకూరు హెచ్ డబ్ల్యు విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన జిల్లా కోఆర్డినేటర్ చుంచు రామకృష్ణ



మధిర జూన్ 17 (వృదయం ప్రతినిధి) మధిర మండలం దెందుకూరు ఎంపీపీఎస్ హెచ్ డబ్ల్యు పాఠశాల నందు 15వేలరూపాయలతో పాఠశాలలోని 70 మంది విద్యార్థులకు రాత పుస్తకాలను జిల్లా కోఆర్డినేటర్ చుంచురామకృష్ణ చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. గ్రామ పెద్దలు పొలిమేర జీవన్ లైన్మెన్ 5000,యద్దనపూడి జ్యోతి 2000, పాఠశాల ఉపాధ్యాయ బృందం 8000, మొత్తం 15000 ఆర్థిక సహకారం తో పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోఎంఈఓ వై ప్రభాకర్, దెందుకూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పగిడిపల్లి శాంతమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులుడిశ్యామలరావు,గ్రామ కార్యదర్శి బండి నాగేంద్ర బాబు అంగన్వాడీ టీచర్స్ పగిడిపల్లి సావిత్రి, అంగన్వాడి ఆయా పి జ్యోతి స్కావెంజర్ ప్రమిల, పాఠశాల శ్రేయోభిలాషులు పగిడిపల్లి సంజీవయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు ఆటపాటలతో విద్యను బోధిస్తున్నాం

**సిడిపిఓ రాధికా రెడ్డి**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 17(వృదయం ప్రతినిధి) అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను బోధిస్తున్నామని రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడి పాఠశాలల్లో చేర్పించాలని మహాదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి అన్నారు అంగన్వాడి సెంటర్ లో 10 నుంచి 17 వరకు జరిగే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంకుసాపూర్ అంగన్వాడి సెంటర్ లో బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మహాదేవపూర్ సిడిపిఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లో ఉన్న లబ్ధిదారుల అందరి ఇళ్ళకి సందర్శించి రెండున్నర నుంచి మూడు సంవత్సరాల పిల్లలను గుర్తించి ప్రతి ఒక్కరిని అంగన్వాడీలో చేర్పించాలి ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని అన్నారు అంగన్వాడి సెంటర్ లో పిల్లలకి సొంత అనుభవాలతోటి నేర్చుకోవడానికి తగిన అవకాశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు పిల్లలకు నేర్పించడానికి నెలవారీ సిలబస్ తో వారికి అర్థమయ్యే విధంగా విద్యను బోధించడం జరుగుతుందని అన్నారు పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించడానికి అవసరమైన బోధన సామాగ్రిని ప్రయివేట్ విద్యాసంస్థలకు దీటుగా అంగన్వాడి సెంటర్ లోనే ప్రీ స్కూల్ మెటీరియల్ ఉన్నాయని పిల్లలకు ఇంగ్లీష్ మరియు తెలుగు కథలు పాటలు ఆటలు పూర్వ గణిత భావనలు పూర్వ పటన%శీ%,లిఖితము పైన అవగాహన కల్పిస్తూ వారికి సరైన విధంగా అవకాశాలను కల్పిస్తూ నేర్చుకోవడానికి పిల్లలలో మేధో వికాసాన్ని పెంచడానికి దోహదపడేందుకు టీచర్స్ కు సూచనలు సలహాలు ఇచ్చి పిల్లల అభివృద్ధికి తోడ్పడే విధంగా తయారు చేయడం జరుగుతుందని అన్నారు పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం వలన స్వేచ్ఛ పూరిత వాతావరణంతో పాటు వారికి అవసరమైన శారీరక మానసిక సాంఘిక అభివృద్ధిని సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శివరాణి పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ స్వప్న అంగన్వాడీ టీచర్స్, షహీదా బేగం, శ్రీలత, ఆయలు బాలింతలు గర్భిణీలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూన్ 17 (వుదయం ప్రతినిధి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యంజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు పేదవారు కూడా కడుపునిండా తినాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేపట్టడం ద్వారా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి ఇథనాల్ ప్యాకరీని నిర్మిస్తామని ప్రకటించడం ప్రజా వ్యతిరేక చర్య

## -అయిజ అఖిలపక్ష కమిటీ



అలంపూర్ జూన్ 17 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామములో నిర్మిస్తున ఇథనాల్ ఫ్యాక్టరీనీ వ్యతిరేకిస్తూ ఈ నెల 4వ తేదిన పెద్ద ఎత్తున ప్రజలు సుమారు 12 గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్న దౌర్జన్యంగా ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం 2, 3వ తేదిల్లో ప్రైవేట్ సైన్యం, బౌన్సర్లతో నిర్మించడానికి పూనుకున్నారు. అడగడానికి వెళ్ళిన గ్రామ పెద్దలను మర్యాద లేకుండా మాట్లాడి రెచ్చగొట్టే పద్ధతులకు ఒడిగట్టారు. దీంతో మరుసటి రోజు వందలాది ప్రజలు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అడ్డుకునే సమయములోనే మరియమ్మ పై బౌన్సర్లు దాడి చేసి తల పగుల గొట్టారు. దీంతో కోపోద్రిక్తులయిన ప్రజలు కంటైనర్ ను దగ్ధం చేశారు. పలు పలు వాహనాలను ధ్వంసం చేశారని మీడియా సమావేశంలో అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ నాయకత్వంలో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి నప్పుడు ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేయడానికి ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పి, మళ్ళీ తిరిగి ఎవరి ప్రోద్బలం వల్ల మంత్రి ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మిస్తానని ప్రజలను రెచ్చే గొట్టె తీరులో మాట్లాడుతున్నాడు. దీనిని అఖిలపక్ష కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 40 మందిపై కోసు నమోదు చేసి 12 మందిని జైలుకు పంపటం జరిగింది. ఇందులో పత్రిక ఎడిటర్, ఒక సబ్ టైలర్. ఒక టీచర్ పై కేసు పెట్టడం చూస్తుంటే ఇది ప్రభుత్వ నాయకులు ఎవరో దీని వెనుక వున్నారని వారి రుద్రం వల్లే ఇదంతా జరుగుతుందని అర్థం అవుతుంది అని అఖిలపక్ష నాయకులు మండిపడ్డారు. ఇకనైనా ప్రభుత్వం పంతాలకు పోకుండా ఇతను ఫ్యాక్టరీ రద్దు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా అఖిలపక్ష కమిటీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాముడు, సి.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అధిక పోషకాలు లభిస్తాయి



జయశంకర్ భూపాలపల్లి జూన్ 17(వుదయం ప్రతినిధి) అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టికాహారం ద్వారా చిన్నారులకు అధిక పోషకాలు లభిస్తాయి అని ఐసిడిఎస్ నిర్వాకులు ప్రధవ్ ఎంజీవో మహాదేవపూర్ ఐ సి డి ఎస్,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమ్మయ్య అన్నారు మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ కుదురుపల్లి గ్రామ అంగన్వాడి సెంటర్లో బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోఆర్డినేటర్ సమ్మయ్య మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందించే పౌష్టిక ఆహారాల వల్ల చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల ఉంటుందని అన్నారు ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారాలు అందిస్తూ చిన్నారులకు అర్థమైయే విధంగా ఆటపాటలతో సంతోషకరమైన వాతావరణంలో విద్యను బోధించడం జరుగుతుందని ప్రవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాల నిర్వాణ కొనసాగుతుందని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను ఐదు సంవత్సరాల వయసు వరకు అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నిర్మల, ఆయా శంకరమ్మ, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సంపత్, సతీష్, సంధ్య, తో పాటు చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం.

## -ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండ.
## -ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుంది.
## -కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల జూన్ 17 (వుదయం ప్రతినిధి) అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో ఇబ్రహీంపట్నం మండలానికి సంబంధించిన వివిధ హోదాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 10 లక్షల 37 వేల 500 రూపాయల విలువ గల 30 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావాలని ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక అవసరాల విద్యార్థుల అడ్మిషన్ కొరకుబడిబాట



జూన్ 17 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): దమ్మపేట మండలం దమ్మపేట ప్రత్యేక అవసరాల విద్యార్థులకొత్త అడ్మిషన్ కోసం బడిబాట కార్యక్రమం చేయడం జరిగింది, కొత్తపేట ప్రాథమిక పాఠశాల పరిధిలో గల ప్రత్యేక అవసరాల విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడి అడ్మిషన్స్ తీసుకోవడం జరిగింది అలాగే భవిత సెంటర్లో ప్రత్యేక అవసర విద్యార్థుల కు ప్రభుత్వం అందించే వివిధ రకాల అలవెన్సును లు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది అదేవిధంగా ఫిజియోథెరపీ మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే ఫిజియోథెరపీ ప్రత్యేక అవసరాలు విద్యార్థులకు డాక్టర్ ప్రభాకర్ ఫిజియోథెరపీ చేయడం జరిగింది మండలంలో ప్రతి మంగళవారం జరుగుతున్న ఈ ఫిజియోథెరపీని మండలంలో ఉన్న ప్రతి సి డబ్ల్యూ ఎస్ అని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాశాఖ అధికారి, కిసరి, లక్ష్మీ తెలియజేశారు ప్రత్యేక అవసరాలు విద్యార్థులకు ప్రభుత్వం వివిధ రకాల పరికరాలను ఇస్తున్నది ఈ కార్యక్రమంలో మండల ఐఆర్పి కోఆర్డినేటర్ నాగలక్ష్మి,కనకదుర్గ, మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను అమలు చేయాలి

## కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి అశోక్



నాగర్ కర్నూల్ జూన్ 17(వుదయం ప్రతినిధి) అంటరానితనం కుల వివక్షతపై జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు మంగళవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందు ప్లాకార్డులతో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి సోమవారం నిర్వహించాల్సిన పౌర హక్కుల దినాన్ని జరపడం లేదని జీవో నెంబర్ 105 128 ని అమలు చేయాలని డిమాండ్ చేశారు గ్రామాలలో దళితులపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్న అధికారులు మాత్రం అగ్రకులాల వైపు ఉంటున్నారు తప్ప దళితుల వైపు ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు అట్రాసిటీ కేసులు పెట్టిన విచారణ పేరుతో జాప్టన్ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జగదీష్ రాజు ధర్మయ్య రాములు మల్లికార్జున్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం చేసిన స్నేహ మిత్రమండలి



నారాయణపేట టౌన్ జూన్ 17 (వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలో స్నేహ మిత్ర మండలి సభ్యుడు ప్యారసాని వెంకట్ రాములు ఆకస్మిక మరణం చెందడంతో ఆయన కుటుంబానికి నారాయణపేట స్నేహ మిత్ర మండలి మంగళవారం ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆ కుటుంబం ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగా ఉండడంతో స్నేహ మిత్ర మండలి సభ్యులు, మిత్రులంతా కలిసి ఆయన భార్యకు 20 వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. స్వర్గస్తులైన తమ మిత్రుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి అధ్యక్షుడు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి,సభ్యులు డి.మల్లేష్,గుత్తి రమేష్,శివకుమార్,సురేష్,వకీల్ ప్రశాంత్,గోపాల కృష్ణ పాల్గొన్నారు.

# క్రీడాశాఖ మంత్రిని కలిసిన కాసాని వీరేష్ ముదిరాజ్



హైదరాబాద్, జూన్ 17,(వుదయం ప్రతినిధి),తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు స్వీకరించిన వాకేటి శ్రీహరిని తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా, మండల విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి

## -ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేసిన
## -జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు



గద్వాల జూన్ 17 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జిల్లా, మండల విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్వి, యు ఎస్ ఫ్ ఐ, పి డి ఎస్ యు, నడిగడ్డ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు విజయలక్ష్మి (ఆర్ జే డి హైదరాబాద్ )కి, మంగళవారం గద్వాల డి ఈ ఓ కార్యాలయంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో నిబంధనలకు వ్యతిరేకంగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేసుకొని ఇష్టం వచ్చినట్లులు పుస్తకాల అమ్ముకోవడం జరుగుతోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పాఠశాల విద్యార్థులను చదువు పేరుతో బుక్ స్టాల్ పేరుతో బేరసారాలు నడుపుతున్నారు. పలు పాఠశాలలు వారికి అనుకూలమైన బుక్ స్టాల్ లో మాత్రమే తీసుకోవాలని విద్యార్థుల మీద ఒత్తిడి తీసుకుని వస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వాలని నిబంధనలు పాటించకుండా విద్యార్థులును మోసం చేస్తున్నారు. ప్రవేటు పాఠశాలల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు తక్షణమే విచారణ ప్రారంభించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలియజేశారు. గుర్తింపు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ స్కూల్స్ ను రద్దు చేయాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. గద్వాల జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల దగ్గర్నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన అనేక జీవోలను తుంగలో తొక్కుతూ యదేచ్ఛగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయి. అనేకసార్లు గద్వాల జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన పట్టించు కోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గద్వాల జిల్లాలో కొన్ని గుర్తింపు లేకుండా పాఠశాలలు నడుపుతు అడ్మిషన్లు చేస్తున్నారు. యూకేజీ కి 36 వేల నుండి 50వేలు వరకు తీసుకోవడం జరుగుతుంది. నిబంధనలు పక్కన పెట్టి బుక్స్ యూనిఫామ్, పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. లక్షలాది రూపాయలను ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు, దానికి తగినట్లుగా సదుపాయాలు కల్పించడం లేదు. అధిక ఫీజులు వసూలు చేస్తూ, కనీస సదుపాయాలు కల్పించకుండా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయి. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని, వాటిపై తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి గద్వాల అధ్యక్షుడు మాజ్, యు ఎస్ ఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి, పి డి ఎస్ యు నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అకేపోగు రాజు, కుమార్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

## -కాట్రపల్లి ఎంపిటిసి క్లస్టర్ కోఆర్డినేటర్ ఉల్లేంగుల నర్సయ్య



రాయపర్తి జూన్ 17 (వుదయం.ప్రతినిధి ): స్థానిక సంస్థల ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాట్రాపల్లి ఎంపిటిసి క్లస్టర్ కోఆర్డినేటర్ ఉల్లెంగల నర్సయ్య అన్నారు. మండలం కాట్రపల్లి గ్రామ పార్టీ అధ్యక్షత వహిస్తున్న సమావేశానికి ముఖ్య అతిథులుగా క్లస్టర్ కోఆర్డినేటర్ ఉల్లెంగల నర్సయ్య హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వీలైనంత త్వరగా రాబోతున్న ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలకు గెలుపే లక్ష్యంగా దూసుకుపోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలని,నాయకులు ఎవరైనా సరే ప్రజా సమస్యలు పరిష్కరణకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మీ గ్రామాల్లో ఉన్న ప్రజలలోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదే అని చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులైన లబ్ధిదారులకు కేటాయించడం వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే తీసుకోవాలి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య,గ్రామ పార్టీ నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం.



కుత్బుల్లాపూర్, జూన్ 17,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి హిల్ కౌంటీ లోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో నిర్వహించిన దేవాలయ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం ఆ వెంకటేశ్వరుడి కరుణా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రాజేందర్ రెడ్డి, కోశాధికారి శ్రీదేవి, సభ్యులు భూపాల్ రెడ్డి, అజయ్ సాగి, పరిమళ, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కాసాని సుధాకర్, గాజుల సుజాత, కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, బిఆర్ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబ శివ రెడ్డి, నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రదీప్ తాళ్లూరి, మహమ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలలో గుంతలను సీ అండ్ వ్యర్థాలతో చదును చేయండి.



కోరుట్ల జూన్ 17 (వుదయం ప్రతినిధి) 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణంలోని పలు వార్డులలో రోడ్డు భద్రతను నీరు నిల్వకుండా నిరోధించడం వీధులు రోడ్లు ప్రజా ప్రదేశాలలో లోతట్టు ప్రాంతాలు గుంతలను గుర్తించి భవన నిర్మాణాల నుండి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరుగుతున్నది ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాల దృష్ట్యా మీ ఇంటి చుట్టు పక్కలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలి డెంగ్యూ మలేరియా వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు మీ ఇంటి నుంచి వచ్చే తడి పొడి హానికర చెత్త లను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారు తొందరగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేని యెడల మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ అశోక్ మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి.

-గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
-మల్లాపూర్ రాయికల్ పోలీస్ స్టేషన్ ల ఆకస్మిక తనిఖీ.
-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్




జగిత్యాల జూన్ 17 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ మంగళవారం మల్లాపూర్ రాయికల్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న నమోదైన కేసుల వివారలు స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని సూచించారు బ్లూ కోల్ట్ పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా షీ టీమ్స్ ట్రాఫిక్ నియమాలు సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమ శిక్షణతో ఉండాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరు కృషి చేయాలని సిబ్బంది అధికారులందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్లు రాజు సుదీర్ రావు సిబ్బంది పాల్గొన్నారు

# తాయమ్మ అవ్వ దేవర లో పాల్గొన్న

-సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు



అలంపూర్ జూన్ 17 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం అయిజ మండలం నౌరోజి క్యాంప్ గ్రామం లో గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు తాయమ్మ అవ్వ దేవర లో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేసి అర్చకుల చేసి ఆశీర్వచనం పొందారు. ఈ కార్యక్రమంలో నౌరోజి క్యాంప్ మాజీ సర్పంచ్ భద్రయ్య, వెంకన్న బింగి దొడ్డి మాజీ ఎంపీటీసీ చిన్న రాముడు, చిన్న తాండ్రపాడు మల్లేష్, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాలయాలు వసూళ్లకు నిలయాలు

-బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ



అలంపూర్ జూన్ 17 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షులు గోపాలకృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్లలో కనీస వసతులు కూడా లేవు కాని యాజమాన్యం విద్య పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. స్కూల్ బస్సులు పూర్తిగా కండిషన్లో లేని బస్సులను పల్లెలకు పంపుతున్నారు. స్కూల్ బస్సులలో పాటలు పెడుతూ డ్రైవర్ లు సెల్ ఫోన్ మాట్లాడుతూ చిన్నారులు బస్సు ఎక్కుతున్నారా, దిగుతున్నారా అని కూడా వారు గమనించడం లేదని అన్నారు. మరి ఇలా అయితే గత సంవత్సరం క్రితం జరిగిన జోగులాంబ గద్వాల జిల్లాలో సమస్య రిపీట్ అయ్యే అవకాశం ఉందని అన్నారు. చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలో బట్టలు అమ్ముతున్నారు అవి ఇంతకు పాఠశాలలా లేక బట్టలు అమ్మే క్లాత్ సెంటర్ల తెలియడం లేదు. కాబట్టి భవిష్యత్తులో పిల్లలకు కావాల్సిన వసతులు విద్యా హక్కు చట్టం ప్రకారం ఫీజులు నియంత్రణలో పిల్లలకు చదువుతోపాటు, ఆటపాటలు వాటికి సంబంధించిన ప్లేగ్రౌండ్స్ ఉండే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూల్ బస్సులకు తలుపులు కిటికీలు జాలీలు ఉండేటట్టు చూసుకోవాలి. ఇవన్ని సమస్యలను వెంటనే జిల్లా విద్య అధికారులు, మండల విద్యాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ధర్నాలు భవిష్యత్తులో చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, వెంకటాపురం మహేష్, మేడి కొండ భూత్ అధ్యక్షులు శ్రీరాములు, పరమేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి



రాయపర్తి జూన్ 17 (వుదయం ప్రతినిధి): విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి చెందిన సంఘటన తీర్మాలయపల్లి లో మంగళవారం చోటుచేసుకుంది. వివరలోనికి వెళితే మండలంలోని తీర్మాలయపల్లి గ్రామానికి చెందిన దొంతర బోయిన రాజయ్య తన వ్యవసాయ దుక్కి ఎద్దు మేతకు వెళ్లి ట్రాన్స్ఫారం తగలడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికి అక్కడే మృతి చెందింది. వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్న ఆ కుటుంబం దుక్కిటె ద్దు మృతి చెందడంతో కన్నీరు కారుస్తున్నది ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు సుమారు 85 వేల విలువగల దుక్కి టెద్దు స్థానిక ప్రజలు అంటున్నారు.

# కూరగాయల పంటలతో రైతులు అభివృద్ధి చెందాలి

-నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ జూన్ 17 (వుదయం ప్రతినిధి) రైతులకు లాభాలు చేకురే పంటలలో కూరగాయల పంట సాగు చాలా లాభాలు వస్తాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రైతులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ దామరగిద్ద మండలం లో పర్యటించారు. మద్యల బిడ్ గ్రామ పంచాయతీ శివారు లో శంకర్ అనే రైతు తన పొలం లో తీగపందిరి పంట అయిన కాకర కాయ, సొర, టమోటా పంటను పరిశీలించారు. రైతులకు ఇంకా మెరుగైన్ పంటలకు ప్రభుత్వం తరపునుండి హని బాక్స్ లపై అవగాహన కల్పించి రైతులకు హని బాక్స్ లను అందిస్తామని కలెక్టర్ రైతులకు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా గత్ప గ్రామం లో నిర్వహిస్తున్న భూ భారతి రైతు సదస్సు కేంద్రాన్ని సందర్శించారు. ఈ గ్రామం లో నిర్వహించిన సదస్సులో ఎన్ని ఫీర్యాదులు వచ్చాయి వాటి వివరాలను తెలుసుకున్నారు. ఎలాంటి ఫీర్యాదులు అందయి వచ్చిన ఫీర్యాదులను పరిశీలించి నోటిస్ ఇవ్వాలని, నోటిస్ కు 7 రోజుల సమయం ఉ ంటుంది కాబట్టి పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎన్ని మంజూరీ అయినవి అందులో గ్రౌండింగ్ ఎంత అయిందని అడిగి తెలుసుకున్నారు. గత్ప గ్రామ పర్యటన కంటే ముందు దామరగిద్ద కేజీబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు తక్కువగా ఉండటం తో పాఠశాల ప్రారంభం అయి గత నాలుగు రోజులు అవుతున్న నేటికీ విద్యార్థులు రాకపోవడం తో విద్యార్థుల తల్లి దండ్రులకు ఫోన్ చేయాలని సూచించారు. రెండు రోజులలో అందరు విద్యార్థులు వచ్చేటట్లు చూడాలన్నారు. కానుకుర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న 9 వ సంవత్సర ఇంటర్నెషనల్ యోగ డే సందర్బంగా పాఠశాల లో ఆయుష్ హెల్త్ అండ్ వెల్నెస్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈనెల 21 వ తేది నాడు యోగ డే సందర్బంగా విద్యార్థులకు యోగ పై అవగాహన కల్పించాలన్నారు. నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులతో పాఠశాల వసతుల పై ఆరా తీశారు.

# వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు.

-ప్రభుత్వ భూమిని స్వయంగా మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో తో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు




పర్వతగిరి, జూన్ 17 (వృదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు నియోజకవర్గానికి ప్రతిష్టాత్మక ఇంటిగ్రెటెడ్ స్కూల్ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడంతో మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రం లోని గువ్వల బోడు కి చెందిన ప్రభుత్వ భూములను మంగళవారం రోజున ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలతో కలిసి ఇంటిగ్రేటెడ్ స్కూల్, మున్స్ఫిక్ కోర్టు, సబ్ జైలు, సబ్ డివిజన్ కోసం అనువైన స్థలాన్ని పరిశీలన చేసినారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, మున్స్ఫిక్ కోర్టు, సబ్ జైలు, సబ్ డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలకు స్థల పరిశీలనకు ఎమ్మెల్యే నాగరాజు రావడం పట్ల గ్రామస్తులు, ముఖ్యంగా తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ. సుదీర్ఘ కాలంగా ఎంతోమంది ఎమ్మెల్యేలు వర్ధన్నపేట నియోజకవర్గానికి పరిపాలన చేసిన కూడా నియోజకవర్గాన్ని ఏ రోజు పట్టించుకున్న పాపాన పోలేదని, నియోజకవర్గంలో అనువైన స్థలం లేదని దాటవేసి ప్రభుత్వ విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించుకొని పోయారు. దీంతో నియోజకవర్గ అభివృద్ధి కుంటపడిపోయిందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. నేను నాయకుడిని కాదు సేవకుని అని మరొకసారి నిరూపించుకోవడానికి సమయం ఆసన్నమైందని వర్ధన్నపేట పట్టణ ప్రజలు ఎంతోకాలంగాఎదురుచూస్తున్న కల ఈ యొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్, ద్వారా నిజం కానుండటంతో వారి ఆనందానికి అవధులు లేవు. నియోజకవర్గ అభివృద్ధికి, ముఖ్యంగా విద్యా రంగానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. "మా పిల్లల భవిష్యత్తుకు ఇది ఒక గొప్ప బహుమతి. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇక్కడే వస్తుందని తెలిసి చాలా సంతోషంగా ఉన్నట్లు పట్టణ ప్రజలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు పట్టణ, మండల పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకోవడం కోసం వర్ధన్నపేట పట్టణ ప్రాంతంలో యంగ్ ఇండియా స్కూల్ మరియు మున్స్ఫిక్ కోర్టు, సబ్ డివిజన్, సబ్ జైలు పలు ప్రభుత్వ కార్యాలయాలు తీసుకురావడం కోసం కృషి చేస్తున్నానన్నారు. స్థానిక దళిత, గిరిజన రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు రావడం చాలా సంతోషకరం వారందరికీ నా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు అని ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. గువ్వల బోడు ప్రాంతం పాఠశాల నిర్మాణానికి అత్యంత అనుకూలంగా ఉందని, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాలకు చేరుకోవచ్చని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమై, పాఠశాల విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని ఆయన హామీ ఇచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గం విద్యాభివృద్ధికి ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఒక మైలురాయిగా నిలవనుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆధునిక వసతులతో కూడిన ఈ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎండీ. చోటేమియా, పోశాల వెంకన్న గౌడ్, వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, నాంపెల్లి రవీందర్, ఎండీ. ఆఫ్సర్, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాల చేర్పించాలి.

-ఉపాధ్యాయులతో కలిసి సిఆర్పి బడిబాట కార్యక్రమం.
-సిఆర్పి తండా రమేష్.





ఖానాపురం జూన్17 (వుదయం ప్రతినిధి) బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు పిఆర్పి తండా రమేష్ తెలిపారు. సిఆర్పి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా మనుబోతుల గడ్డ, బండమామిడితండా, పెద్దమ్మగడ్డ పాఠశాలల ఉ పాధ్యాయులతో కలిసి సీఆర్పీ బడిబాట కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామాలలోని పిల్లల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు సిఆర్పి కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు ఉచితంగా ధ్యాహ్న భోజనము పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ తదితర వసతులను ప్రభుత్వము విద్యాశాఖ కల్పించిందని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్నారని పిల్లల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సిఆర్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకన్న, అశోక్, ఉపాధ్యాయ బృందం సుగుణాకర్ రెడ్డి, రవి, సుధాకర్ , లక్షపతి, వాగ్య, వీరన్న, అశోకు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: బండారు నరసింహారావు మార్కెట్ కమిటీ చైర్మన్



మధిర జూన్ 17 (వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా మధిర,ఎర్రుపాలెం మండలం పరిధిలోని రైతు వేదిక లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, రైతులతో ముఖాముఖి,వీడియో కాన్ఫరెన్స్ సందేశ కార్యక్రమంలో రైతులతో కలిసి బండారు నరసింహారావు గారు వీక్షించారు. ఈసందర్భంగా బండారు నరసింహారావు మాట్లాడుతూరైతును రాజు చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పెద్దపీట వేసిందన్నారు. రైతు పండించిన సన్నధాన్యానికి రూ.5వందల బోనస్, రైతు రుణమాఫీ,సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా ఎకరానికి రూ.12వేలు అందజేస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అద్యక్షులు సూరంశెట్టి కిషోర్,వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర,ఎర్రుపాలెం మండల తహసీల్దార్లు ఆర్ రాంబాబు, ఉషాశారద నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో యోగ పై అవగాహన కల్పిస్తున్న ఆయుర్వేద వైద్య సిబ్బంది




మధిర జూన్ 17 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ ఆదేశానుసారము దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 21 న నిర్వహించే 11వ యోగ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మధిర వారు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమంలో భాగంగా టిఎంఆర్ఎస్, జెసి మధిర బాయ్స్1 నందు విద్యార్థులకు యోగా ఆసనాలు యోగ వలన కలుగు ఆరోగ్య ప్రయోజనాలను వివరిస్తూ యోగ పై అవగాహన కలిగిస్తున్నారు. ప్రతి రోజు శ్వాశ మీద ధ్యాస పెట్టి ప్రాణాయామం యోగ ముద్ర సూర్యనమస్కారాలు వజ్రాసనం లాంటివి చేయడం వలన చదువుపై ఏకాగ్రత పెరిగి ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడుతుంది ప్రతి ఒక విద్యార్థి ప్రతి రోజు క్రమం తప్పకుండా కనీసం 30నిమిషాలు యోగ పై శ్రద్ధ పెట్టాలని వైద్యులు డాక్టర్ వెంకట్ లాల్ కోరారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ వైద్యాధికారి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఏన్మూర్,ఆయుష్ వైద్య ఉద్యోగుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కందులరాంబాబు,ఎస్డి అన్సార్, యోగఇన్స్ట్రక్టర్స్ గణేష్ బాబు, భవాని పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి.



పరకాల జూన్ 17 (వుదయం ప్రతినిధి): రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో నూతన చట్టం తీసుకు వస్తామని హమి ఇచ్చినట్లు గా రాష్ట ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రజల భూ సమస్యల పరిష్కారం సులభతరం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయంగా భూ భారతి చట్టం ఏర్పాటులో భాగంగా పరకాల నియోజకవర్గ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి. ఆదేశాల మేరకు పరకాల మండల పరిధిలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో పాల్గోన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. సన్న చిన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని,రైతులకు హక్కులు కల్పించాలనే ఉ ద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతన భూ భారతి చట్టం తీసుకు రావడం జరిగింది తర తరాలుగా సాగు చేసుకుంటూ పట్టాలు లేని రైతు లందరికి ప్రజా ప్రభుత్వం సమగ్రంగా సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వబోతుందని,గత ప్రభుత్వ హయంలో రైతులందరికి సబ్సిడిల ను ఇవ్వకుండా మోసం చేసిందని,ప్రజా ప్రభుత్వం రైతుల మేలుతో పాటు ప్రతి రైతు శ్రేయస్సు కు కృషి చేస్తుందని ప్రజల కోసం పరితపించే ప్రజా ప్రభుత్వానికి అండగా నిలువాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి రెవెన్యూ సిబ్బంది మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక రైతులు తదితరులు పాల్గోన్నారు.

# స్థానిక సమరానికి సిద్ధం కావాలే ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి జూన్ 17(వుదయం ప్రతినిధి) గత ఏప్రిల్ మాసంలో వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సక్సెస్ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ కార్యకర్త స్థానిక సమరానికి సిద్ధం కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభను ఏ విధంగా సక్సెస్ చేశామో అదే రీతిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని అన్నారు. సభను సక్సెస్ చేయడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకుడికి ఆయన ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, ఈ క్రమంలో గ్రామాల్లోని నాయకులు సంసిద్ధం కావాలన్నారు. ముఖ్యంగా గత 17నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విదానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందనే విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. గత పదేళ్ల పాలనలోబీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్బంగా కార్యకర్తలు, నాయకులకు దశా దిశా నిర్ధేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి ఒక ప్రస్థానం బుక్ను ఆయన ఆవిష్కరించి కార్యకర్తలు నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కు రాకేష్, లింగంపల్లి శ్రీనివాస్ రావు, శ్రీపతి బాపు,అలీమ్ ఖాన్, ఆన్కారి ప్రకాష్, తడకల రమేష్, మహిళా నాయకురాలు, కేదారి గీత, సౌజన్య, స్వప్న, తో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం. ప్రాథమిక విద్యకు సహకరించిన తల్లిదండ్రులకు ఘన సన్మానం.



పరకాల జూన్ 17 (వృదయం ప్రతినిధి): అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్టు పరకాల మండలం నాగారం సెక్టార్ సూపర్వైజర్ జె. రాణి ఆధ్వర్యంలో పరకాల యంపీడీఓ పెద్ది.ఆంజనేయులు, పరకాల సీడీపీఓ స్వాతి మేడం ముఖ్య అతిధులుగా పాల్గొనీ వెల్లంపల్లి గ్రామంలో సామూహిక అక్షరాభ్యాసం, అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య విజయవంతంగా కొనసాగుటకు సహకరించినటువంటి తల్లిదండ్రులకు సన్మానం చేయడం జరిగింది. అనంతరం అంగన్వాడీ బడి బాట ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పరకాల మండల యంపీడీవో ఆంజనేయులు ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్టు సిడిపిఓ స్వాతి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయుటకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దడం జరుగుతుందని అంగన్వాడీ కేంద్రాలను గ్రామీణ ప్లే స్కూల్స్ గా తీర్చిదిద్దుతూ ఐసిడిఎస్ ద్వారా పోషకాహారం అందిస్తూ పిల్లల సంరక్షణ చేయడం జరుగుతుంది పిల్లల్లో సమగ్ర అభివృద్ధి కలిగే విధంగా అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఐదు సంవత్సరాల పిల్లల్లో 80 శాతం మెదడు అభివృద్ధి చెందుతుందని ఈ వయసులో పిల్లలతో పరిసరాలు పూర్వ పఠనం పూర్వ లికితం పూర్వ గణితం అలాగే నైతిక, సామాజిక, శారీరక మేధో వికాస, సాంఘిక అభివృద్ధి పొందే విధంగా ఆటపాటల ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో పాఠ్యప్రణాళిక రూపొందించడం జరిగిందని రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ప్రభుత్వం ద్వారా అందిస్తున్నటువంటి సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు అనిత అంగన్వాడీ టీచర్స్ సుజాత ,మమత, పద్మ , హైమావతి, రమాదేవి, స్వర్ణ ఆశా కార్యకర్తలు స్వప్న, లలిత, రజిత ఆయాలు పూలమ్మ రాజమ్మ కవిత పూలమ్మ ఏఎల్ఎంఎస్ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు, చిన్నారులు, హాజరు కావడం జరిగింది

## మృతుడు మెరుగు రాజేష్ కుటుంబాన్ని పరామర్శ.

### ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు



పర్వతగిరి,జూన్ 17 ( వృదయం ప్రతినిధి ): వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన మెరుగు రాజేష్ ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా మంగళవారం ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చినారు.ఎమ్మెల్యే వెంట టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏపీ రాజు, కాంగ్రెస్ నాయకులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పోశాల వెంకన్న గౌడ్, మహమ్మద్ చోటే, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్ మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ లో మూడు సంవత్సరాల శిక్షణకు దరఖాస్తు ఆహ్వానం.

జగిత్యాల జూన్ 17 (వృదయం ప్రతినిధి) అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ లో మూడు సంవత్సరాల శిక్షణ పొందుటకు 2025 – 26 సంవత్సరంలో షెడ్యూలు కులముల లా పట్టభద్రుల ఎంపిక చేయుట కొరకు పూర్వపు కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ రాజన్న సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల ప్రస్తుత జిల్లాల నివాసులైన షెడ్యూలు కులములకు చెందిన అర్హత కలిగిన లా పట్టభద్రుల నుండి దరఖాస్తులు తేదీ 10 6 2025 నుండి మరొకటి ఏదో 2025 వరకు ఆన్లైన్ (ఇ పాస్ వెబ్ సైట్) % ష వ ఎ ం అ ` వ `జూర్:వశ్రీఖఅస్త్రుఖువజూఖుంం.ఎస్త్రస్త్ర.ఎశీజ.ఆఅ% ద్వారా దరఖాస్తు చేసుకోగలరని కోరనండి అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ లో మూడు సంవత్సరాల శిక్షణ పొందుటకు ఇక చేయబడిన ఆ పట్టభద్రులకు నెలకు ఒక్కరికి మూడు వేల రూపాయలు స్టైపండ్ పుస్తకములు ఫర్నిచర్ కొరకు 50వేల రూపాయలు మంజూరు చేయబడింది షెడ్యూల్ క్రమం ఆన్లైన్ దరఖాస్తు చేసుకొనుటకు ప్రారంభ తేదీ 10 6 2025 ఆన్లైన్ దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 31 7 2025 అభ్యర్థుల ఎంపిక తేదీ 10 8 2005 నిబంధనలు సంవత్సర ఆదాయం రెండు లక్షల రూపాయలకు మించరాదు జతపరచవలసినవి కులం సర్టిఫికెట్ ఆదాయం సర్టిఫికెట్ గ్రాడ్యులేషన్ లా సర్టిఫికెట్ బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఆధార్ కార్డ్ బ్యాంక్ అకౌంట్ పాస్బుక్ జిరాక్స్ కాదు ఇతర వివరములకై ఆయా జిల్లాలోని సంబంధిత షెడ్యూల్ కులములు అభివృద్ధి కార్యాలయం నందు సంప్రదించగలరు

## జిల్లా కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్

హనుమకొండ, జూన్ 17(వృదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా కలెక్టర్ ను కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ కు పులేబోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్నాల గోనాద్, హనుమకొండ నియోజవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, కాంగ్రెస్ సేవాదళ్ తెలంగాణ ఇన్స్పెక్టర్ పల్లపు



యాదగిరి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్ పాల్గొన్నారు.

## అందుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం.

జగిత్యాల జూన్ 17 (వృదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా మల్కాపూర్ రోడ్డు లో ఉన్న ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవి ఈ పాఠశాలలో 1 నుండి ఐదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం ఒకటి నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియం లో బోధించబడును ఈ పాఠశాలలో ఉచితంగా విద్య భోజనం ఉస్తి అందించబడును విద్యతో పాటు ప్రత్యేక సాఫ్ట్వేర్ తో రూపొందించిన కంప్యూటర్ శిక్షణలో వివిధ కళల్లో శిక్షణ అందించబడును ఈ పాఠశాలలో చేరుటకు ఆరు నుండి 14 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి జిల్లా మెడికల్ బోర్డుచే జారీ చేయబడిన సదరం సర్టిఫికెట్ 40 శాతం నుండి 100 శాతం అందత్వం కలిగిన బాలబాలికలు అర్హులు కావున కరీంనగర్ జిల్లా ఇతర జిల్లాలకు చెందిన అంద బాలబాలికలను వారి తల్లిదండ్రులు ఆ గ్రామాల్లోని ఉపాధ్యాయులు సర్పంచులు గ్రామ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు స్వచ్ఛంద సంస్థలు కరీంనగర్లోని ప్రభుత్వ అందుల ఆశ్రమ పాఠశాలలో చేర్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతున్నాం వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు 9440550345, 9701190124, 9700457939, 9440338424 నంబర్స్ కి వాట్సాప్ ద్వారా మీ సదరం ఆధార్ కార్డు మీ ఉద్ది కార్డ్స్ కాంటాక్ట్స్ నెంబర్స్ పంపించగలరు

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రైతు రక్షణ సమితి నాయకులు.



పరకాల జూన్ 17 (వృదయం ప్రతినిధి ): హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ ని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు ఎలకతుర్తి మండల ప్రధాన కార్యదర్శి మాధవరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన, రైతులకు భరోసా అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే విజయరమణ





పెద్దపల్లి జిల్లా: జూన్, 17 (వృదయం) ప్రతినిధి: కాల్వశ్రీరాంపూర్, మండలంలోని పెద్దంపేట, లక్ష్మీపూర్, ఆరేపల్లి, మల్యాల, మీర్జంపేట, పారుపల్లి, మల్లయ్యపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించడమే కాకుండా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇండ్ల స్థలాల్లో ముగ్గులు వేసి లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. అనంతరం మిర్జంపేటలో ?13 లక్షల రూపాయలతో దాతల సహాయంతో నిర్మించిన రామాలయం షెడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, గత 30 ఏళ్లలో రైతుకు నిజమైన లాభం చేకూర్చిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు.రైతులకు వర్షాకాల పంటల కోసం 'రైతు భరోసా', రెండు ఎకరాల వరకు ఆర్థిక సాయంతో పాటు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ వంటి పథకాల వల్ల రైతులు ఆర్థికంగా లాభపడుతున్నారని వివరించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించి రైతుల పంటలు కాపాడినట్లు చెప్పారు. రైతులు పంట మార్పిడి చేసి ఎక్కువ లాభాలు పొందాలని సూచించారు. ఇసుక, మట్టి మాఫియాలను నియంత్రించినట్లు చెబుతూ, ఇంటి నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లే వెసులుబాటును కల్పించినట్లు తెలిపారు. ఇటుక బట్టీల యజమానులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు మట్టి సరఫరా జరుగుతోందని చెప్పారు. ఎవరైనా తనపై అవినీతి ఆరోపణలు నిరూపిస్తే, తాను సిద్ధంగా ఉన్నానని మిర్జంపేట రామాలయంలో దేవుని సాక్షిగా చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు భూమి ఉన్న ప్రతి ఒక్కరికి అందిస్తామని హామీ ఇచ్చారు. 2009లో తన ఎమ్మెల్యే పదవిలో ఉన్నప్పుడు కోటి రూపాయలతో పెద్దంపేట, పందిళ్ళ, లక్ష్మీపూర్ మీదుగా బీటీ రోడ్ నిర్మించానని, కానీ ఆ తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కనిపించలేదని వ్యాఖ్యానించారు. మిర్జంపేట సమ్మక్క సారలమ్మ జాతర రోడ్డుకు త్వరలో బీటీ రోడ్డు వేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు లంక సదయ్య, వంగల తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాజన వేనసదయ్య, తుల మనోహర్ రావు, శివరామకృష్ణ, బంగారి రమేష్, మొగిలి సదానందం, కోచాల సదానందం, మాదాసు సతీష్, ఎండీ సజ్జు, సబ్బానీ రాజమల్లు, ఓరిగంటి కొమురయ్య, రానవేణి శ్రీనివాస్, ఎండీ రహీం ఖాన్, ఎంపీడీవో పూర్ణచందర్, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

### -కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





మెట్ పల్లి జూన్ 17 (వృదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రోసిడింగ్ పత్రాలను అందజేయడం జరిగింది అందుకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రోసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగిందని ఇందులో భాగంగా శనివారం లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇండ్ల ప్రోసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అంజిరెడ్డి 7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ అబుల్ ఖయ్యూమ్ శంకర్ మహేందర్ రాజగోపాల్ అలీం ఖలీం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదార నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధుల వైద్య సేవలకు మంత్రికి వినతి.

### -సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల జూన్ 17 (వృదయం ప్రతినిధి) వయోవృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ కు వినతిపత్రం అందించామని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తెలిపారు మంగళవారం హైదరాబాద్ లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ఆధ్వర్యంలో వయోవృద్ధులు కుటుంబ సమస్యలతో పాటు వివిధ కారణాలతో ఒత్తిడులకు గురవుతున్నారని ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగించడానికి ఒకే చోట వివిధ వ్యాధులకు చికిత్స అందేలా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వయోధికులకి ప్రత్యేక చికిత్స వార్డులు ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలు అందించాలని ఈ వార్డుల్లో జనరల్ మెడిసిన్ సర్జరీ నేత్ర చెవి ముక్కు దంత గొంతు మానసిక నరాలకి సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులకి ఇన్ పేషంట్లుగా ఉచిత వైద్య చికిత్సలు అందించాలని మంత్రిని కోరామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు రాష్ట్ర జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు

## గుంటలమయంగా దమ్మాయిగూడెం టూ ఖమ్మం హైవే రోడ్డు

### -చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు.

### -గందరగోళంలో వాహనచోడాకులు , ప్రయాణికులు



పాలేరు తిరుమలాయపాలెం మండలం జూన్ 17 (వృదయం ప్రతినిధి ): తిరుమలాయపాలెం మండలపరిధిలోని దమ్మాయిగూడెం టూ చింతపల్లి వరకు ఖమ్మం హైవే రోడ్డుపై మామూలు నుండి అతిభారీ గుంటలు పడ్డాయి నిత్యం బిజీ, బిజీ గా ఉండే రోడ్డుపై భారీ నుండి అతి భారీ వాహనాలు వాటి పరిమితికి మించి అధిక లోడుతో వెళ్ళటమే కారణం అని స్థానికులు వాపోతున్నారు ఏదీ ఏమైనప్పటికైని హైవే రోడ్డుపై పడినగుంటలతో నిత్యం ఖమ్మం పట్టణానికి పనులపై వెళ్లి వచ్చే ప్రయాణికులు ఆ గుంటలను తప్పించలేక ఒక్కొక్కసారి ప్రమాదలకు కూడా గురవుతున్నారు ఇలా జరుతున్నా కానీ ఆ గుంటలను పూడ్చలేక ఆర్ అండ్ బీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా చోద్యం చూస్తుండటం గమనార్హం. ఏదీ ఏమైనప్పటికినీ అధికారులు ఇకనైనా అధిక లోడ్లతో వెళ్లే వాహనాలను గమనించి అట్టి వారిపై తాగుచర్యలు తీసుకోవాలని అదేవిదంగా అట్టి హైవే రోడ్డుపై పడిన గుంటలను తక్షణమే పూడ్చి వాహనదారులను ప్రయాణికులను ప్రమాదాలనుండి తప్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అంతర్జాతీయ కరాటే దినోత్సవ వేడుకలు



మెట్ పల్లి జూన్ 17 (వృదయం విలేఖరి) మెట్పల్లి మండల కేంద్రంలోని సమావేశ మందిరంలోని అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని జగిత్యాల జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులతో ప్రపంచ కరాటే దినోత్సవం వేడుకలను నిర్వహించారు ఈసందర్భంగా కరాటే దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు కరాటే విన్యాసాలు చేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్పల్లి మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్ ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు ల చేతుల మీదుగా కరాటే లోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు మెడల్స్ వేసి సర్టిఫికెట్స్ అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు నేపథ్యంలో తమని తాము కాపాడుకోవడానికి ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు చిన్ననాటి నుండే కరాటే శిక్షణ ఇప్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ అవినాష్ శివాని రోహిత్ రోషన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలి

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, జూన్ 17(వృదయం జిల్లా ప్రతినిధి) : 3 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరినీ తల్లిదండ్రులు దగ్గరలోని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ హనంకొండ జిల్లా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి గారి అధ్యక్షతన 49వ డివిజన్ జులైవాడ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట – అంగన్వాడి బాట ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అంగన్వాడి సెంటర్ కి పిల్లల్ని పంపించినట్లయితే వారిలో శారీరక పెరుగుదలతో పాటు మానసిక, సామాజిక, మేధో అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. అంగన్వాడీ టీచర్స్ అందరూ చిత్తశుద్ధితో న్యూ కరికులమ్ ప్రకారం ఫాలో అవుతూ పిల్లలని అంగన్వాడీ కేంద్రం పూర్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి మాట్లాడుతూ ఉదయం 9 గంటలకే అన్ని అంగన్వాడీ కేంద్రాలలో బెల్ మోగించి ప్రీస్కూల్ కార్యక్రమాలని న్యూ టైం టేబుల్, సిలబస్ ద్వారా నిర్వహిస్తూ ప్రీస్కూల్ నమోదు, హాజరు ను పెంచి, పిల్లలని సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్వాడీ సెంటర్లోనే ఉంచవలసిందిగా కోరారు. ఆరోగ్యలక్ష్మి ద్వారా అందించే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలోనే తినేలాగా సూచించారు. స్థానిక 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని, ఒక గర్భిణీ గా ఉన్నప్పటి నుంచి అంగన్వాడి సెంటర్స్ లో నమోదు చేసుకొని, అంగన్వాడి సర్వీసెస్ అన్ని అందుకుంటూ పుట్టిన బిడ్డకి ఐదు సంవత్సరాల వయసు వచ్చేవరకు కూడా అంగన్వాడి సెంటర్ లో అంగన్వాడీ టీచర్ల చే సంరక్షించబడుతుందని తెలియజేశారు. అదేవిధంగా వారి కూతురైన ఆధ్యా పటేల్ మూడు సంవత్సరాలు పాపని కూడా అంగన్వాడి కేంద్రంలో జాయిన్ చేయడం జరిగింది. 30 మంది మూడు సంవత్సరాల నిండిన పిల్లలకి జిల్లా కలెక్టర్, 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హనుమకొండ సిడిపిఓ ఎం విశ్వజ, సూపర్వైజర్స్ వి రాజలక్ష్మి , ఎం జ్యోతి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ డి. ప్రీతి, డిహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ డి కళ్యాణి అండ్ స్టాఫ్, సఖి అడ్మిన్ హైమావతి అండ్ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు ఎం ప్రసన్న, రమాతార , అంగన్వాడి హెల్పర్లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, అంగన్వాడి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు

నిజాంసాగర్, జూన్ 17 (వృదయం ప్రతినిధి): ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన ఇన్చార్జి మంత్రిగా నియమింపబడిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మంగళవారం



మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీరాజ్ రోడ్లకు మదనపు నిధులు కేటాయించాలని, జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధికి తమ తోడ్పాటు అందించాలని కోరారు. ఫోటో. మంత్రి సీతక్కను కలిసిన దృశ్యం




# బిజినెస్





## తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు..

మహిళలు ఎక్కువగా ఇష్టపడేదాంట్లో ఏదైనా ఉన్నదా అంటే అది బంగారమే. మగువల మనసు దోచడంలో బంగారం ముందు స్థానంలో ఉంటుంది. అంతే కాకుండా చిన్న ఫంక్షన్స్ నుంచి పెద్ద పెద్ద శుభకార్యాల వరకు ఏ వేడుక జరిగినా మహిళలు ఒంటి నిండా బంగారం ధరించడానికికే ఎక్కువ ఆసక్తిచూపుతుంటారు. అంతే కాకుండా ఇంట్లో పెళ్లి జరుగుతుందంటే బంగారం కొనుగోలు చేయడంపైనే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపుతారు. ఇంకొంత మంది అయితే బంగారం కొనుగోలు చేసి ఇంట్లో పెట్టుకుంటారు. కానీ ఇప్పుడు బంగార కొనుగోలు చేయాలంటే చుక్కలు చూడాల్సిన పరిస్థితులు ఎదురు అవుతున్నాయి. ఎందుకంటే ? రోజు రోజుకు పసిడి ధరలు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. నేడు బంగారం ప్రియులకు గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే పసిడి ధర కాస్త తగ్గింది.జూన్ 17, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,500 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.93,040గా ఉంది. జూన్ 16 2025 సోమవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.101,510గా ఉండగా,నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.101,500గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.93,050గా ఉండగా, నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.93,040గా ఉంది. ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.101,500 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.93,050 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.101,500 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.93,050లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,19,800 లుగా ఉంది. వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.101,500, 22 క్యారెట్ల ధర రూ.93,050 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది.

## ఎగుమతుల్లో మళ్లీ క్షీణత



వరుసగా రెండు నెలల పాటు సానుకూల వృద్ధిని నమోదు చేసిన ఎగుమతుల రంగం మే నెలలో మరోసారి ప్రతికూల వృద్ధిలోకి దిగజారింది. ప్రపంచ విపణిలో పెట్రోలియం ఉత్పత్తుల ధరల తగ్గుదల, అంతర్జాతీయ అనిశ్చితుల ప్రభావంతో మే నెల ఎగుమతులు 2.17% పడిపోయి 3,873 కోట్ల డాలర్లకు (రూ.3.33 లక్షల కోట్లు) పరిమితం అయ్యాయి. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం వాణిజ్య లోటు 2,188 కోట్ల డాలర్లకు (రూ.1.88 లక్షల కోట్లు) తగ్గింది. దిగుమతులు కూడా 1.7% తగ్గి 6,061 కోట్ల డాలర్లుగా (రూ.5.21 లక్షల కోట్లు) నమోదయ్యాయి. ఇదిలా ఉండగా ఏప్రిల్–మే నెలల్లో మొత్తం ఎగుమతులు 3.11 శాతం పెరిగి 7,719 కోట్ల డాలర్లకు (రూ.66.4 లక్షల కోట్లు) చేరగా దిగుమతులు 8 శాతం వృద్ధితో 12,552 కోట్ల డాలర్లుగా (రూ.10.79 లక్షల కోట్లు) నమోదయ్యాయి. రెండు నెలల వాణిజ్య లోటు 4,833 కోట్ల డాలర్లుగా (రూ.4.16 లక్షల కోట్లు) ఉంది. మే నెలలో ప్రతికూల వృద్ధి నమోదైన వస్తువుల్లో బియ్యం, ఇనుప ఖనిజం, వజ్రాభరణాలు, ఇంజనీరింగ్, కొన్ని రకాల టెక్స్‌టైల్ ఉత్పత్తులు ఉన్నాయి. క్రూడాయిల్ దిగుమతులు 26.14%, బంగారం దిగుమతులు 12.6% తగ్గినప్పటికీ టీ, కాఫీ, సుగంధ ద్రవ్యాలు, రసాయనాలు, మెరైన్ ఉత్పత్తులు, ఫార్మా విభాగాల్లో మాత్రం సానుకూల వృద్ధి నమోదైంది. ఆహార వస్తువుల ధరలు తగ్గడంతో దేశంలో టోకు ధరల ద్రవ్యోల్బణం మే నెలలో 0.39 శాతానికి దిగి వచ్చింది. ఇది 14 నెలల కనిష్ఠ స్థాయి. గత ఏడాది ఇది మే నెలలో 2.74 శాతంగా ఉంది. కూరగాయల ధరలు 21.62 శాతం, ఇంధన విభాగం 2.27 శాతంతో ప్రతి ద్రవ్యోల్బణ స్థితిని నమోదు చేశాయి.

## ఖాతాదారులకు షాక్ ఇచ్చిన ఎస్బీఐ..




దేశంలో ఎక్కువ సంఖ్యలో పెట్టుబడిదారులు తమ సొమ్మును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించే వివిధ పథకాల్లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. పోస్టాఫీసు తర్వాత గ్రామీణులు ఎస్బీఐ అంటే నమ్మకంతో ఉంటారు. ఎస్బీఐ కూడా ఎప్పటికప్పుడు ఖాతాదారులకు తన సేవలను విస్తరిస్తూ ఉంటుంది. అయితే ఇటీవల ఎస్బీఐ వడ్డీ రేట్ల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన డిపాజిటర్లకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. జూన్ 15 నుంచి ఎస్బీఐ వివిధ కాలపరిమితులలో రూ.3 కోట్ల వరకు రిటైల్ టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అలాగే సేవింగ్స్ ఖాతా రేటును ఆల్–టైమ్ కనిష్ట స్థాయి 2.5 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపులు కొత్త, పునరుద్ధరణ డిపాజిట్లను ప్రభావితం చేస్తాయి. ఈ నెల ప్రారంభంలో ఆర్బీఐ రెపో రేటులో 50 బేసిస్ పాయింట్ల తగ్గించడంతో ఎస్బీఐ ఈ మేరకు చర్యలు తీసుకుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బ్యాంకు లాభాల మార్జిన్లను కాపాడటం ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేస్తున్నారు. ఎస్బీఐకు సంబంధించిన రూ.36 లక్షల కోట్ల రుణ పోర్ట్‌ఫోలియోలో దాదాపు 45 శాతం రెపో రేటుతో ముడిపడి ఉంది. వీటిలో రూ.8.3 లక్షల కోట్ల గృహ రుణాలు, రూ.1.2 లక్షల కోట్ల వాహన రుణాలు ఉన్నాయి. తత్ఫలితంగా కొత్త కస్టమర్లకు బ్యాంకునకు సంబంధించిన అగ్ర గృహ రుణ రేట్లు ఇప్పుడు 7.5 శాతంగా ఉన్నాయి. బెంచ్‌మార్క్ రేటు తగ్గింపు వల్ల బ్యాంకు వార్షిక వడ్డీ ఆదాయం దాదాపు రూ.8,100 కోట్లు తగ్గుతుందని అంచనా. ఈ ప్రభావాన్ని తగ్గించడానికి పొదుపు డిపాజిట్ రేట్లను తగ్గించడం వేగవంతమైన పరిష్కారాన్ని అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పొదుపు ఖాతాల్లో రూ.23 లక్షల కోట్లు ఉండటంతో తక్కువ వడ్డీ చెల్లింపు వల్ల బ్యాంకుకు ఏటా దాదాపు రూ.5,750 కోట్లు ఆదా అవుతుందని భావిస్తున్నారు. ఈ తరహా సర్దుబాట్లు ఎస్బీఐ మాత్రమే చేయడం లేదని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కూడా అధిక విలువ కలిగిన డిపాజిట్లపై తన పొదుపు ఖాతా రేటును అన్ని నిల్వలపై 2.75 శాతానికి తగ్గించిందని నిపుణులు వివరిస్తున్నారు. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లను 25 బేసిస్ పాయింట్ల వరకు తగ్గించింది.



## ఆ టాటా కారు ఈవీ వెర్షన్ రిలీజ్.. టాప్ రేపుతున్న నయా ఫీచర్లు

భారతదేశంలోని కారు లవర్స్ ఇటీవల ఈవీ కార్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. మైలేజ్ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తూ అన్ని కంపెనీలు లాంగ్ రేంజ్ ఈవీలను లాంచ్ చేయడంతో కొనుగోలుకు ముందుకు వస్తున్నారు. తాజాగా ప్రముఖ కంపెనీ టాటా తన సియెర్రాను ఈవీ వెర్షన్‌ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. టాటా మోటార్స్ సియెర్రా ఎస్‌యూవీను ఐసీఈ, ఈవీ వేరియంట్లలో రీ లాంచ్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ట్రై–స్క్రీన్ సెటప్, అధునాతన ఫీచర్లు, లెవెల్ 2 ఏడీఏఎస్ వంటి అత్యాధునిక భద్రతా సాంకేతికతలతో ఈ కారును లాంచ్ చేయనున్నారు. హారియర్ ఈవీతో మార్కెట్‌ను షేక్ చేస్తున్న టాటా మోటార్స్ ఈ సంవత్సరం సియెర్రాతో మరో ఊపు తీసుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ మోడల్‌ను ముందుగా 2025 భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రదర్శించారు. ఇప్పటికే ఈ ఎస్‌యూవీకు సంబంధించిన స్పై షాట్లు ఇప్పటికే ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నాయి. దాదాపు ఇరవై సంవత్సరాల తర్వాత టాటా సియెర్రా తిరిగి మార్కెట్లోకి వచ్చి ఈ రంగంలో మరోసారి ఆధిపత్యం చెలాయిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. త్వరలోనే సియెర్రా ఎస్‌యూవీ ఐసీఈ, ఈవీ వేరియంట్లు రెండూ కొనుగోలుకు అందుబాటులో ఉండున్నాయి. టాటా సియెర్రా డ్రైవింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ట్రై–స్క్రీన్ సెటప్‌తో ఆకట్టుకోనుంది. ఇటీవల వెల్లడైన నివేదికల ప్రకారం ప్రతి యూనిట్ 12.3 అంగుళాలు స్క్రీన్‌తో వస్తుంది. ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌కు సంబంధించిన సెంటర్ యూనిట్, డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ఒక స్క్రీన్‌పై ఉంటాయి. కొన్ని నెలల క్రితం భారతదేశంలో ప్రారంభించిన మహీంద్రా ఎక్స్‌ఈవీ 9ఈ ప్రేరణతో ఈ కారులో కొన్ని మార్పులు చేశారని పుకార్లు షికారు చేస్తున్నాయి. పనోరమిక్ సన్‌రూఫ్, హర్మాన్ సౌండ్ సిస్టమ్, డ్యూయల్–టోన్ డ్యాష్‌బోర్డ్, స్టైలిష్ ఫోర్–స్పోక్ మల్టీఫంక్షనల్ స్టీరింగ్ వీల్, వైర్‌లెస్ ఛార్జింగ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, డాష్‌బోర్డ్‌పై సాఫ్ట్–టచ్ మెటీరియల్స్, ఆటోమేటిక్ అడ్జస్టబుల్ వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు ఉంటాయి. టాటా సియెర్రా ఇటీవల విడుదల చేసిన హారియర్ ఈవీలో వచ్చినట్లుగానే అనేక ప్రసిద్ధ భద్రతా ఫీచర్స్‌తో వస్తుంది. సరౌండ్–వ్యూ కెమెరా, 2 ఏడీఏఎస్,

హెచ్‌డీ రియర్‌వ్యూ మిర్రర్, ప్రామాణికంగా ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, ఇతర ప్రయోజనాలతో వస్తాయి. ఐసీఈ వెర్షన్ 2.0 లీటర్ల డీజిల్ ఇంజన్, 1.5 లీటర్ల టర్బోచార్జ్డ్ జీడీఐ పెట్రోల్ ఇంజన్‌ను కలిగి ఉండే అవకాశం ఉంది. ఈ ఇంజన్ ఎంపికలతో మాన్యువల్, ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌లు రెండూ అందుబాటులో ఉండే అవకాశం ఉంది. ఎలక్ట్రిక్ వెర్షన్ హారియర్ ఈవీ మాదిరి బ్యాటరీ ప్యాక్, డ్యూయల్–మోటార్ ఏడబ్ల్యూడీ సిస్టమ్‌ను ఉపయోగించే అవకాశం ఉంది.

## మరింత వేగంగా యూపీఐ చెల్లింపులు..




భారతదేశంలో డిజిటల్ పేమెంట్లు రోజురోజుకూ వృద్ధి చెందుతున్నాయి. 2016లో నోట్ల రద్దు సమయంలో అందుబాటులోకి తీసుకొచ్చిన యూపీఐ చెల్లింపులు తక్కువ సమయంలో ప్రజాదరణ పొందాయి. ముఖ్యంగా దేశంలో చిల్లర సమస్యకు యూపీఐ చెల్లింపులతో చెక్ పడింది. తాజాగా యూపీఐ చెల్లింపులు మరింత వేగంగా సాగుతున్నాయని పలువురు నిపుణులు చెబుతున్నారు. యూపీఐ చెల్లింపు జూన్ 16న మరింత వేగంగా సాగాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొత్త ఆదేశాలతో వేగవంతమైన చెల్లింపులు సాధ్యమయ్యాయని చెబుతునినారు. బ్యాంకులు, చెల్లింపు యాప్‌లతో సహా అన్ని యూపీఐ యాప్‌లు యూపీఐ ఆధారిత ఆర్థిక, ఆర్థికేతర సేవలకు గరిష్ట ప్రతిస్పందన సమయాన్ని తగ్గించాలని ఆదేశించింది. ఈ కొత్త నిబంధనల నేపథ్యంలో యూపీఐ లావాదేవీని పూర్తి చేయడానికి పట్టే సమయం అంటే డబ్బు పంపడం లేదా స్వీకరించడమైన 15 సెకన్లకు పరిమితం అయ్యింది. గతంలో యూపీఐ చెల్లింపులకు గరిష్ట సమయం 30 సెకన్లుగా ఉంటే ఎన్‌పీసీఐ దాన్ని 15 సెకన్లకు తగ్గించింది. ఈ తగ్గింపు గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి అన్ని యూపీఐ ప్లాట్‌ఫారమ్‌లతో సహా యోనో ఎస్బీఐ, ఐమొబైల్ పే, ఇతర బ్యాంకింగ్ యాప్‌లకు వర్తిస్తుంది. సాధారణంగా ఓ వ్యక్తి క్యూఆర్ కోసం స్కాన్ చేశాక సంబంధిత బ్యాంక్ ఎన్‌పీసీఐ సిస్టమ్ ద్వారా మరో బ్యాంకునకు "చెల్లింపు" అభ్యర్థనను పంపుతుంది. ఆ బ్యాంకు ఖాతా యాక్టివ్‌గా ఉందా? లేదా వివరాలు సరిగ్గా ఉన్నాయా? వంటి విషయాలను తనిఖీ చేసి డబ్బు అందినట్లు నిర్ధారణను తిరిగి పంపుతుంది. ఈ నిర్ధారణ ఎన్‌పీసీఐ సిస్టమ్ ద్వారా సంబంధిత బ్యాంక్‌కు తిరిగి వెళుతుంది. దాంతో మన మొబైల్‌లో ట్రాన్స్‌యాక్షన్ సక్సెస్‌ఫుల్ అని వస్తుంది. ఇప్పటి వరకు ఈ మొత్తం ప్రక్రియకు 30 సెకన్లు పట్టేది. కానీ జూన్ 16, 2025 నుంచి దీనికి కేవలం 15 సెకన్లు మాత్రమే పడుతుంది. కేవలం చెల్లింపులు మాత్రమే కాకుండా లావాదేవీ స్థితిని తనిఖీ చేయడం లేదా విఫలమైన చెల్లింపులను తిరిగి పొందడం వంటి కార్యకలాపాలు ఇప్పుడు 30 సెకన్లకు బదులుగా కేవలం 10 సెకన్లు మాత్రమే పడుతుంది. కాబట్టి లావాదేవీ విషయంలో తప్పు జరిగితే మీరు ఆ లావాదేవికి సంబంధించిన అప్‌డేట్ పొందడానికి లేదా దానిని తిరిగి పొందడానికి ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం ఉండదు.

## కర్నాటకలో బైక్ ట్యాక్సీ సేవలు రద్దు

కర్నాటక హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఆ రాష్ట్రంలో బైక్ ట్యాక్సీ సేవలు నిలిచిపోయాయి. సోమవారం ఉదయం నుంచి ర్యాపిడో, ఉబర్, ఓలా సంస్థలు తమ సేవలను నిలిపివేశాయి. హైకోర్టు ఆదేశాలతో తమ సేవలను నిలిపివేస్తున్నట్టు ర్యాపిడో వెల్లడించింది. సేవలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నామని పేర్కొంది. బైక్ ట్యాక్సీ సేవలను ఉబర్ మోటో కొరియర్ కింద మార్చింది. మరో అగ్రిగేటర్ ఓలా తన యాప్‌లో బైక్ ట్యాక్సీ ఆప్షన్‌ను తొలగించింది. మోటార్ వెహికల్ చట్టంలో బైక్ ట్యాక్సీల ప్రస్తావన లేకపోవడంతో ఈ సేవలను నిలిపివేయాలంటే కర్ణాటక హైకోర్టు సింగిల్ బెంచ్ గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశంపై క్యాబ్ సర్వీసు సంస్థలు సవాలు చేయడంతో డివిజన్ బెంచ్ కూడా సింగిల్ బెంచ్ ఆదేశాలను సమర్థించింది. జూన్ 20లోగా దీనిపై తమ స్పందన తెలపాలని కర్నాటక ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 24కు వాయిదా వేయగా.. తాత్కాలికంగా బైక్ ట్యాక్సీ సేవలు నిలిచిపోయాయి. దీంతో గిగా వర్కర్లు తమ ఉపాధిని కోల్పోయారు.

# జాతీయం - అంతర్జాతీయం



## సివిల్ దుస్తుల్లో వస్తే

**అధికారిక విధులుగా భావించలేం**

సివిల్ దుస్తుల్లో వస్తే అధికారిక విధులుగా భావించలేమని పోలీసులకు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సివిల్ దుస్తుల్లో వచ్చి కారు డ్రైవర్‌పై కాల్పులు జరపడంపై నమోదైన కేసులో విచారణ కొనసాగాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈమేరకు 9 మంది పంజాబ్ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. పోలీసులపై సాక్షాలను ధ్వంసం చేశారన్న అభియోగాలను పునరుద్ధరిస్తూ జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఏప్రిల్ 29 వ తేదీన తీర్పు చెప్పింది. దీనిని తాజాగా సుప్రీం కోర్టు.. వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. కేసు పూర్వాపరాలు... 2015 జూన్ 16 వ తేదీన సాయంత్రం 6.30 గంటల సమయం లో అమృత్‌సర్ లోని వర్కాబటాలో రోడ్డులోఐ20 కారులో వెళ్తున్న వ్యక్తిని బొలెరో , ఇన్నోవా, వర్నా కార్లలో వచ్చిన 9 మంది పోలీసులు చుట్టుముట్టారు. సివిల్ దుస్తుల్లో వచ్చిన వారు.. తుపాకులతో దగ్గరి నుంచి కారులో ఉన్న ముఖ్జీత్ సింగ్‌పై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల సంఘటనను ప్రత్యక్షంగా చూసిన ఇద్దరు వ్యక్తులు అప్రమత్తం చేయడంతో స్థానికులు గుమికూడారు. ఈలోగా డీసీపీ పరంపాల్ సింగ్ అక్కడికి వచ్చారు. భారీగా పోలీసులను మోహరించారు. నంబరు ప్లేట్లను తొలగింపజేశారు. ఈ ఘటనపై నకిలీ ఎన్‌కౌంటర్ కేసు నమోదైంది. ఈ కేసును రద్దు చేసేందుకు పంజాబ్, హర్యానా హైకోర్టు 2019 మే 20 వ తేదీన నిరాకరించింది. దీంతో పోలీసులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో డిసిపితోపాటు పోలీసుల ప్రాసిక్యూషన్‌కు ముందస్తు అనుమతీ అక్కరలేదని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

## జనగణనకు గెజిట్ నోటిఫికేషన్

న్యూఢిల్లీ: దేశంలో 16ఏండ్ల తరువాత చేపట్టనున్న జనగణనకు సోమవారం కేంద్ర హెూం శాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ జనగణన మొత్తంగా 16వది కాగా స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జనగణన కానుంది. రెండు దశల్లో చేపట్టే ఈ ప్రక్రియ 2027 మార్చి 1 నాటితో పూర్తి కానుంది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్మూకాశ్మీర్, లద్దాఖ్, ఉత్తరా ఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో 2026 అక్టోబర్ 1 నాటికి, రెండో దశలో భాగంగా దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో 2027 మార్చి 1నాటికి జనగణన పూర్తి కానుంది. అయితే ఈసారి జనగణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుందని కేంద్ర హెూంశాఖ వెల్లడించింది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదు చేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్టు పేర్కొంది. 1948 నాటి జనగణన చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్టు వివరించింది. ఇక 2021లో జనగణన కోసం ప్రభుత్వం రూ.12,695.58 కోట్లను కేటాయించగా.. ఈసారి జనగణనకు రూ. 13 వేల కోట్ల వరకూ వ్యయం అయ్యే అవకాశం ఉండగా.. ప్రస్తుతానికి కేంద్రం 2025-26 బడ్జెట్‌లో కేవలం రూ. 574.80 కోట్ల నిధులను మాత్రమే కేటాయించింది.

## అహ్మదాబాద్ ఘటనపై ప్రస్తుత దర్యాప్తును ఆపొద్దు

న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా 171 విమానం కూలిపోయిన విషాద ఘటనకు సంబం ధించి అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (ఐసిఎఓ) రూపొందించిన అంతర్జాతీయ ప్రొటోకాల్స్, నిబంధనల ప్రకారం భారత్‌కు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) తన స్వతంత్ర దర్యాప్తును ప్రారంభించింది. విమానం కూలిపోవడానికి దారి తీసిన కారణాలు, పరిస్థితులపై విచారణ జరుపుతోంది. ఈ దర్యాప్తులో భాగంగా, ఏఏఐబీ, విమానం బ్లాక్ బాక్స్‌లను, ఇతర సాక్ష్యాధారాలను స్వాధీనం చేసుకోనుంది. సంబంధిత అంతర్జాతీయ సంస్థలు, విమానం, ఇంజన్ తయారీదారులు, ఇతర పక్షాల సహకారంతో తన దర్యాప్తులను పూర్తి చేయనుంది. ఈలోగా ఆశ్చర్యకర పరిణామం చోటు చేసుకుంది. ఏఏఐబీ ఏ లక్ష్యాలనైతే పేర్కొందో దాదాపుగా అవే లక్ష్యాలతో అంటే ప్రమాదానికి మూల కారణాన్ని నిర్ధారించడం కోసం హెూం కార్యదర్శి అధ్యక్షతన భారత ప్రభుత్వం 'ఉన్నత స్థాయి కమిటీ' (హెచ్ఎల్‌సీ)ని ఏర్పాటు చేసింది. బ్లాక్ బాక్స్‌లను స్వాధీనపరుచుకోవడం, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు జరపడం వంటి ఈ కమిటీ ఇతర లక్ష్యాలు కూడా దాదాపుగా అలాగే వున్నాయి. ఉన్నత స్థాయిలో అధికారులతో కూడిన ప్రభుత్వ దర్యాప్తు కమిటీని ఇలా సమాంతరంగా ఏర్పాటు చేయడం వల్ల ఏఏఐబీ దర్యాప్తునకు విఘాతం కలుగుతుంది. పైగా ఈ దర్యాప్తు ప్రక్రియలో ఐసిఎఓ అనెక్స్ 13 కింద ఏఏఐబీని ఏర్పాటు చేయడం యొక్క ప్రధాన ఉద్దేశమైన ప్రభుత్వ జోక్యం గురించి సందేహాలు తలెత్తుతాయి.

## ఇజ్రాయెల్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ దాడి

ఇరాన్‌లోని అత్యంత కీలక స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు సాగుతున్నాయి. టెహ్రాన్ అగ్నిగుండంగా మారింది. సోమవారం కూడా ఇరాన్‌లోని అణు కేంద్రాలు, చమురు క్షేత్రాలను లక్షంగా చేసుకుని తాము క్షిపణి దాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) ప్రకటించింది. ఇరాన్ లోని సైనిక కేంద్రాలు, అణు కేంద్రాలు లక్షంగా చేసుకుని దాడులు సాగిస్తామని , దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతాలలో ఉండే పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఇజ్రాయెల్ ముందస్తు హెచ్చరికలు వెలువరించింది. ఇప్పటికే 210 ప్రాంతాలను ఎంచుకుని దాడులు జరిపినట్లు ఇరాన్ ప్రతిఘటన నామమాత్రంగానే ఉన్నట్లు అధికారికంగా తెలిపారు ఇక దాడులతో ఇరాన్ అగ్రశ్రేణి నాయకత్వంలో కలవరం చెలరేగింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆగకుండా భీకర రీతిలో టెహ్రాన్, ఇతర ప్రాంతాల్లో ఇజ్రాయెల్ క్షిపణి దాడులు సాగుతున్నాయి. ఈ పరిణామంతో భద్రత అధికారుల హెచ్చరికలతో ఇరాన్ సుప్రీం నేత అయాతుల్లా ఖమేనీని అత్యంత సురక్షిత ప్రాంతానికి తరలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, క్షిపణి నిరోధక వ్యవస్థలతో కంచుకోటగా ఉండే ఓ ప్రాంతంలోని ఓ రహస్య బంకర్‌లోకి ఆయనను తరలించారు. ఖమేనీ ఇప్పుడు కుటుంబంతో పాటు ఈశాన్య టెహ్రాన్‌లోని బంకర్‌లో తలదాచుకుంటున్నట్లు వెల్లడైంది. ఖమేనీ ఇతర అగ్రనేతలు లక్షంగా ఇజ్రాయెల్ సేనలు అర్ధరాత్రి తరువాత వారి నివాసాలపై దాడులకు దిగాయి. ఇవి రాత్రి అంతా కొనసాగాయి. ఈలోగానే అగ్రనేతలు రహస్య మార్గాల ద్వా రా బంకర్లలోకి వెళ్లినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపా యి. ఇరాన్ అధ్యక్షుడు నివాసం ఉండే మోనిరియో ప్రాంతంలో ఇజ్రాయెల్ దాడులు జరిగాయి. దీనితో ఇక్కడ భయానక పరిస్థితి నెలకొంది. తమ వేగు సంస్థల కీలక సమాచారంతో ఇరాన్‌కు భారీ నష్టం కల్గించేలా ఇజ్రాయెల్ దాడులకు దిగుతోంది. ఈ క్రమంలోనే ఇరాన్‌కు చెందిన ప్రముఖ అణుశాస్త్రవేత్తలు, సైనిక ఉన్నతాధికారులు ప్రాణాలు పొయ్యాయి. మరో వైపు తమ ఆపరేషన్ రైజింగ్‌లో భాగంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులలో పౌర నివాసిత ప్రాంతాలు కూడా ధ్వంసం అయ్యాయి. టెహ్రాన్ ఇతర ప్రధాన నగరాలు ఇప్పుడు శిథిలావస్థలో ఉన్న పలు భవనాలతో ఉంది. ఇజ్రాయెల్ దాడులలో ఇప్పటికే ఇరాన్ సైనిక దళాల పర్యవేక్షకుడు మహమ్మద్ బాఘేరి, రెవల్యూషనరీ గార్డ్ అధిపతి మేజర్ జనరల్ హుస్సెన్ ఫలామీ, ఇంటలిజెన్స్ చీఫ్ కూడా బలి అయ్యారు. ఇజ్రాయెల్ తమ దాడుల తొలిదశలోనే ఖమేనీని అంతమొందించాలని నిర్ణయించింది. దీనికి ట్రంప్ అంగీకరించలేదు. అణు కార్యక్రమాల నిలిపివేతకు ఇరాన్‌కు ఓసారి చివరి అవకాశం ఇవ్వాలని అత్యంత పకడ్బందీగా ఖమేనీ నివాసం పరిసరాల్లో దాడులు సాగించారు.

## ఇరాన్‌పై బాంబుల దాడి..

**సురక్షిత ప్రాంతాలకు భారతీయ విద్యార్థుల తరలింపు**



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం జరుగుతుండటంతో ఇరాన్ లో ఉన్న భారతీయ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో వీడియోలను షేర్ చేస్తున్నారు. దీంతో స్పందించిన భారత విదేశాంగ శాఖ.. ఇరాన్ నగరాల్లో చిక్కుకున్న తమ విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టింది. ప్రస్తుతం దాదాపు 10,000 మంది భారతీయులు ఇరాన్‌లో ఉన్నారు. ఇరాన్ లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న క్రమంలో తమ పౌరులను సురక్షితంగా తరలించాలని భారత్ చేసిన విజ్ఞప్తికి టెహ్రాన్ సోమవారం స్పందించింది. భారత దౌత్యవేత్తలు, పౌరులను సురక్షితంగా తరలించడంలో పూర్తి సహకారాన్ని అందిస్తామని టెహ్రాన్ తెలిపింది. ఇజ్రాయెల్ తో కొనసాగుతున్న ఘర్షణ కారణంగా ఇరాన్ వైమానిక ప్రాంతం మూసివేయబడినప్పటికీ భారత్ అభ్యర్థనను దృష్టిలో ఉంచుకుని.. విదేశీ విద్యార్థులు, పౌరులను తరలించేందుకు అజర్‌బైజాన్, తుర్క్‌మెనిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లతో ఉన్న అన్ని భూ సరిహద్దులు ప్రస్తుతం తెరిచి ఉంచామని, భారతీయ పౌరులను సురక్షితంగా తరలించవచ్చని టెహ్రాన్ తెలిపింది. ఇరాన్‌లోని కొంతమంది భారతీయ విద్యార్థులను దేశంలోని సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నట్లు భారత విదేశాంగ శాఖ తెలిపింది. "టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం విద్యార్థుల భద్రతా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తోంది. రాయబార కార్యాలయం సహకారంతో విద్యార్థులను ఇరాన్‌లోని సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారు. ఇతర సాధ్యమయ్యే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నారు" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఇరానీయన్‌లకు ట్రంప్ వార్నింగ్..



ఇరానీయన్లందరూ టెహ్రాన్‌ను ఖాళీ చేయాల్సిందిగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు దిగారు. అణ్వాయుధ ఒప్పందాన్ని ఇరాన్ తిరస్కరించిందని పేర్కొన్నారు. "నేను సూచించిన ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసి ఉండాలి. ఎంత అవమానకరం. మానవ జీవితాలను పణంగా పెట్టడం. ఇరాన్ అణ్వాయుధాలను కలిగి ఉండకూడదు. అందరూ వెంటనే ఇరాన్‌ను ఖాళీ చేయాలి" అని ట్రంప్ తన సోషల్‌మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా కెనడాలో జరుగుతున్న జి7 సదస్సు నుండి ట్రంప్ ఒకరోజు ముందే వీడనున్నట్లు వైట్‌హౌస్ పేర్కొంది. జాతీయ భద్రతా మండలి సమావేశం జరగనున్నట్లు తెలిపింది. ఇజ్రాయిల్ మరియు ఇరాన్‌లను కాల్పుల విరమణకు అంగీకరించేలా చేయడమే ప్రధాన లక్ష్యమైనందున ట్రంప్ ముందస్తు నిష్క్రమణ సరైనదేనని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ పేర్కొన్నారు. ఇజ్రాయిల్, ఇరాన్‌ల మధ్య ఐదవరోజైన మంగళవారం కూడా దాడులు కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున ఇరాన్‌లో భారీ వైమానిక, రక్షణ కాల్పులు జరిగాయని ఇరాన్ మీడియా ప్రకటించింది.320 కి.మీ దూరంలో ఉన్న కీలకమైన అణుస్థావరాలకు కేంద్రమైన నాటాంజ్‌లో కూడా వైమానిక దాడులు జరిగినట్లు తెలిపింది. ఐదురోజుల దాడుల్లో 224 మంది మరణించారని, వారిలో ఎక్కువ మంది పౌరులు ఉన్నారని ఇరాన్ ప్రకటించగా, 24 మంది పౌరులు మరణించారని ఇజ్రాయిల్ పేర్కొంది. ఇరాన్ దాడుల కారణంగా సుమారు 3,000మంది ఇజ్రాయిలీలను ఖాళీ చేయించినట్లు ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ పేర్కొన్నారు.

## మహిళా ప్రయాణికురాలిపై ర్యాపిడో డ్రైవర్ దౌర్జన్యం

ప్రయాణికురాలిపై ఓ రాపిడో బైక్ ట్యాక్సీ డ్రైవర్ చేయిచేసుకున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మూడు రోజుల క్రితం బెంగళూరు లోని జయనగర్ ప్రాంతం లోని ఓ ఫుట్‌వేర్ షోరూం ముందు జరిగిన ఈ సంఘటన తాజాగా వెలుగు లోకి చ్చింది. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరు నగరం లోని ఓ నగల దుకాణంలో పనిచేస్తున్న ఓ యువతి షాప్‌కు వెళ్లడానికి ర్యాపిడో బైక్ టాక్సీని బుక్ చేసుకుంది. రైడర్ ఆమెను షార్ట్‌కట్‌లో తన షోరూం దగ్గరకు తీసుకెళ్లాడు. అయితే రైడర్ బైక్‌ను నిర్లక్షంగా, వేగంగా నడుపుతున్నాడని ఆమె భయాందోళనలకు గురై మధ్యలోనే ఆపేసి బైక్ దిగిపోయింది. రైడర్ డ్రైవింగ్ తీరుపై నిలదీసింది. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగింది. యువతికి కన్నడ, ర్యాపిడో డ్రైవర్‌కు ఇంగ్లీష్ రాకపోవడంతో ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఛార్జీ డబ్బులతో పాటు హెల్మెట్ తిరిగి ఇవ్వాలని ర్యాపిడో డ్రైవర్ గట్టిగా అడిగాడు. దానికి యువతి నిరాకరించింది. దీంతో రైడర్ ఆమెను గట్టిగా కొట్టగా ఆమె కింద పడిపోయింది. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేపట్టారు.

## ఎయిర్‌పోర్టుల మూసివేత.. చిక్కుకుపోయిన వేలాదిమంది

ఇజ్రాయెల్ - ఇరాన్ యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో పశ్చిమాసియా దేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పశ్చిమాసియాలోని పలు దేశాల్లో గగనతలాలపై ఆంక్షలు విధించారు. ఇజ్రాయెల్ భారీ క్షిపణి దాడులకు పాల్పడుతుండడంతో ఇరాన్ తమ గగనతలాన్ని పూర్తిగా మూసివేసింది. లెబనాన్, జోర్డాన్, ఇరాక్‌లోనూ విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పశ్చిమాసియా వ్యాప్తంగా ఎయిర్‌పోర్టులు మూతపడటంతో వేలాది మంది ప్రయాణికులు అక్కడే చిక్కుకోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 10వేలకు పైగా ప్రయాణికులు ఇరాన్ సహా పశ్చిమాసియాలోని పలు ప్రాంతాల్లో చిక్కుకుపోయినట్లు ఓ రిటైర్డ్ పైలట్, విమానయాన భద్రతా నిపుణుడు జాన్ కాక్స్ పేర్కొన్నారు.

## ఆస్ట్రియాలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆస్ట్రియాలో పర్యటిస్తున్నారు. 2022లో రష్యా ఉక్రెయిన్‌పై పూర్తి స్థాయి సైనిక చర్యలు చేపట్టిన అనంతరం ఇది యూరోపియన్ యూనియన్ సభ్య దేశంలో జెలెన్‌స్కీ మొదటి పర్యటన. జెలెన్‌స్కీ సోమవారం ఆస్ట్రియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్‌డెర్ బెల్లెన్ మరియు చాన్సలర్ క్రిస్టియన్ స్టాకర్‌లతో సమావేశం కానున్నారు. అనం తరం ఇద్దరు అధ్యక్షులు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. జెలెన్‌స్కీ భార్య, ప్రథమ మహిళ ఒలెనా జెలెన్స్కా మరియు వాన్ డెరె బెల్లెన్ భార్య డోరిస్ ష్మిడౌర్ కూడా సమావేశం కానున్నారు. శాంతి భద్రతలను ప్రోత్సహించడంలో మహిళల పాత్ర గురించి చర్చించనున్నారు. రెండవ ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఆస్ట్రియా ఖండించింది. అయితే రష్యాతో దౌత్య సంబంధాలను కొనసాగించాల్సిన అవసరాన్ని కూడా నొక్కి చెప్పింది.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. 144మంది డీఎన్ఎ గుర్తింపు

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా ప్రమాదం జరిగిన ఐదు రోజుల తర్వాత 144మంది బాధితులను డిఎన్ఎ నమూనాల ద్వారా గుర్తించామని అధికారులు మంగళవారం వెల్లడించారు. 101 మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించామని అన్నారు. "మంగళవారం ఉదయం వరకు, 144 డిఎన్ఎ నమూనాలను పరీక్షించారు. 101 మృతదేహాలు ఇప్పటికే కుటుంబసభ్యులకు అప్పగించారు. ఈ 101 మృతదేహాల్లో ఐదు విమాన ప్రయాణికులు, సిబ్బంది కాదు " అని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ రాకేస్ జోషి మీడియాకు తెలిపారు. 101 మృతదేహాలు గుజరాత్, మహారాష్ట్ర, బీహార్, రాజస్థాన్ మరియు డయ్యూల్లోని కుటుంబాలకు అప్పగించామని అన్నారు. బాధితులందరి డిఎన్ఎ ప్రొఫైలింగ్ మంగళవారం సాయంత్రం లేదా బుధవారం ఉదయం నాటికి పూర్తవుతుందని భావిస్తున్నామని వైద్యులు పేర్కొన్నారు. ఐదు రోజుల క్రితం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రభుత్వం మెడికల్ కాలేజీ భవనంపై కుప్పకూలిన సంగతి తెలిసిందే. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో బాధితులను గుర్తించేందుకు అధికారులు డిఎన్ఎ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

## ఇజ్రాయిల్ దాడిలో ఖమేనీ సన్నిహితుడు హతం

ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయిల్, ప్రామిస్ ట్రూతో ఇరాన్‌ల మధ్య యుద్ధం ఐదో రోజూ కొనసాగుతోంది. ఈక్రమంలో ఇజ్రాయిల్ దాడిలో ఇరాన్ మరో కీలన నేతలను కోల్పోయింది.టెహ్రాన్‌పై టెల్‌అవీవ్ చేసిన దాడుల్లో ఇరాన్ సీనియర్-మోస్ట్ మిలిటరీ అధికారి, ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సన్నిహిత సైనిక సలహాదారు అయిన అలీ షాద్మానీ మృతి చెందినట్లు ఇజ్రాయెల్ దళాలు వెల్లడించాయి. ఆయన సెంట్రల్ టెహ్రాన్‌లోని ఓ ప్రదేశంలో తల దాచుకున్నట్లు తమకు వచ్చిన కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపినట్లు పేర్కొంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ చేస్తున్న పలు క్షిపణి దాడులకు అలీ షాద్మానీ నేతృత్వం వహించారని తెలిపింది. మరోవైపు ఇరాన్..ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు చేస్తోంది. మంగళవారం దాదాపు 20 బాలిస్టిక్ క్షిపణులను టెల్‌అవీవ్‌పై ప్రయోగించడంతో భారీ నష్టం సంభవించినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. భవనాలు, వాహనాలపై క్షిపణులు పడడంతో మంటలు ఎగసిపడుతున్నట్లు తెలిపింది.



# చక్కని ఆరోగ్యం



## ఈ పండు తింటే మంచిదట..!

మనం తినే పండ్లలో ఆరోగ్యానికి చాలా మేలు చేసే పండ్లలో అంజీర్ పండు చాలా ప్రత్యేకమైనది. చూడటానికి మామూలుగా కనిపించినా.. ఇందులో ఉన్న ఔషధ గుణాలు మనం ఊహించలేనంత గొప్పవి. ముఖ్యంగా పురుషుల ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో ఈ పండు చాలా సహాయపడుతుంది. అంజీర్ పండులో సహజంగా శక్తినిచ్చే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర శక్తిని పెంచడమే కాకుండా శరీరంలోని అన్ని వ్యవస్థలను సమతుల్యంగా ఉంచుతాయి. ముఖ్యంగా ఇందులో ఉండే జింక్ అనే ఖనిజం పురుషుల్లో టెస్టోస్టిరాన్ హార్మోన్ ను ఉత్తేజపరుస్తుంది. ఇది పురుషుల సంతానోత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అంజీర్ పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తనాళాల్లో కొవ్వు గడ్డలు ఏర్పడకుండా ఆపుతాయి. దీని వల్ల గుండె సంబంధిత సమస్యలు దూరంగా ఉంటాయి. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో విటమిన్ B6 ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడులో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరిచి మెదడు పనితీరును పెంచుతుంది. దాని వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది మంచి ఏకాగ్రత వస్తుంది. అంజీర్ పండులో నెమ్మదిగా జీర్ణమయ్యే ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు శుభ్రం చేయడానికి, మలబద్ధకం రాకుండా నివారించడానికి సహాయపడుతుంది. గ్యాస్, అసిడిటీ లాంటి సమస్యలు తగ్గడానికి ఇది సహజ చికిత్సలా పని చేస్తుంది. నిద్రలేమి సమస్యతో బాధపడే వారికి అంజీర్ పండు ఒక మంచి సహాయకారి. ఇందులో ఉండే మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ శరీరాన్ని విశ్రాంతి స్థితికి తీసుకెళ్లి నిద్రను మెరుగుపరుస్తాయి. అంజీర్ పండులో ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల హీమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇది రక్తహీనతను నివారించి శరీరాన్ని శక్తివంతంగా మార్చడంలో సహాయపడుతుంది. అలసట, నీరసం లాంటి లక్షణాలు తగ్గుతాయి. రాత్రిపూట రెండు లేదా మూడు ఎండిన అంజీర్ పండ్లను ఒక గ్లాసు పాలలో నానబెట్టి ఉదయం ఖాళీ పొట్టతో తీసుకోవాలి. ఇలా తీసుకోవడం ద్వారా శరీరానికి పూర్తిగా శక్తి లభిస్తుంది. చలికాలంలో వేడి పాలలో వేసుకుని తినడం మంచిది. బాదం, వాల్ నట్ లతో కలిపి తింటే మరింత మంచి ఫలితం ఉంటుంది.

## ఈ నట్స్ బెనిఫిట్స్ తెలిస్తే షాక్ అవుతారు..

ఈ నట్స్ రెగ్యులర్‌గా తినడం వలన మెదడు పనితీరు మెరుగవుతుంది, కాగ్నిటివ్ ఫంక్షనింగ్ పెరుగుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం,సెలేనియం వలన మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది, ఒత్తిడి తగ్గుతుంది. బ్రెజిల్ నట్స్‌లో సెలేనియం కంటెంట్ అధికంగా ఉంటుంది. సెలేనియం మరియు విటమిన్ ఈ వంటి యాంటీ ఆక్సిడెంట్లు బ్రెజిల్ నట్స్‌లో అధికంగా ఉంటాయి. దీని వలన ఫ్రీరాడికల్స్ తగ్గుతాయి. బ్రెజిల్ నట్స్‌లో ప్రోటీన్స్, ఫైబర్, సెలీనియం, కాపర్, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, థయామిన్, విటమిన్ ఇ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా థైరాయిడ్‌కి ఎంతగానో హెల్ప్ అవుతుంది. బ్రెజిల్ నట్స్‌లో సెలేనియం అధికంగా ఉంటుంది. దీని వలన థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిలో సెలీనియం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. బ్రెజిల్ నట్స్ తినడం వలన ఈ థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది.ల

విటమిన్ ఈ, ఇతర పోషకాలు బ్రెజిల్ నట్స్‌లో అధికంగా ఉండటం వలన చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది.బ్రెజిల్ నట్స్ శరీరంలో క్యాన్సర్ కణాలను నివారించడంలో కూడా ఎంతో మేలు చేస్తాయి. కొలెస్ట్రాల్ నియంత్రణకు కూడా ఇది చాలా మంచిది.



ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. కాబట్టి, క్యాన్సర్ వంటి వ్యాధులని నివారించడంలో కూడా ఇది ఎఫెక్టివ్‌గా ఉంటుంది. బ్రెజిల్ నట్స్ తినటం వల్ల శరీరంలోని జీవక్రియని పెంచడంతో పాటు ప్రోటీన్లు పుష్కలంగా ఉండడం వల్ల కొవ్వుని తగ్గించడంలో కూడా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. బ్రెజిల్ నట్స్ రెగ్యులర్‌గా తినడం వలన మెదడు పనితీరు మెరుగవుతుంది, కాగ్నిటివ్ ఫంక్షనింగ్ పెరుగుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం,సెలేనియం వలన మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది, ఒత్తిడి తగ్గుతుంది. బ్రెజిల్ నట్స్‌లో సెలేనియం కంటెంట్ అధికంగా ఉంటుంది. సెలేనియం మరియు విటమిన్ ఈ వంటి యాంటీ ఆక్సిడెంట్లు బ్రెజిల్ నట్స్‌లో అధికంగా ఉంటాయి. దీని వలన ఫ్రీరాడికల్స్ తగ్గుతాయి.



## రోజూ బెల్లం ముక్క తింటున్నారా?



నేచురల్ స్వీట్నర్‌గా ఉపయోగపడే బెల్లంలో అనేక పోషకాలు ఉంటాయి. అందుకే ప్రతిరోజూ ఒక చిన్న బెల్లం ముక్క తింటే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చక్కెరకు బదులుగా బెల్లాన్ని వాడటం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఇది తీపి తినాలని కోరుకునే ఆశను తీర్చడమే కాకుండా, శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. బెల్లంలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలున్నాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు. బెల్లం తినడం వల్ల రక్తహీనత తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రోజూ బెలం తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే కడుపునొప్పి నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. వంటకాల్లో బెల్లం వినియోగించి ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. బెల్లంలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలున్నాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు. బెల్లం తినడం వల్ల రక్తహీనత తగ్గించుకోవచ్చు. ఇందులో ఉండే ఐరన్ శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. రోజూ బెలం తినడం వల్ల నెలసరి సమయంలో వచ్చే కడుపునొప్పి నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. వంటకాల్లో బెల్లం వినియోగించి ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. బెల్లంలో ఉండే కార్బోహైడ్రేట్స్ మన శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. రోజూ ఓ బెల్లం ముక్క తినడం వల్ల అలసటను కూడా తగ్గించుకోవచ్చు. భోజనం చేశాక ఓ బెల్లం ముక్క తింటే త్వరగా జీర్ణమవుతుంది. దాంతోపాటు స్వీట్స్ తినాలనే కోరికను కూడా తగ్గించుకోవచ్చు. బెల్లంలో యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో హానికరమైన టాక్సిన్లను వెలికితీస్తాయి. సీజనల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు లాంటి సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి. బెల్లంలో ఉండే పొటాషియం, ఫాస్ఫరస్ ఎముకల బలాన్ని పెంచుతాయి. దీనివల్ల శరీరంలో క్యాలరీలు త్వరగా ఖర్చవుతాయి. దీంతో మీరు దృఢంగా ఉంటారు. బెల్లం తినడం ద్వారా గొంతు సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. గొంతు ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండాలంటే బెల్లం తినాలి. బెల్లం తినడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు కూడా త్వరగా తగ్గుతాయి. ఆస్తమా, ఎలెర్జీలకు బెల్లం మంచి ఔషధంలా పనిచేస్తుంది. మీరు తరచూ మలబద్ధకంతో బాదపడుతున్నట్లయితే బెల్లం మీకు మంచి పరిష్కారం చూపిస్తుంది. రోజూ బెల్లం తినడం బెల్లం వల్ల ఈ సమస్య తగ్గి మీరు యాక్టివ్‌గా మారుతారు. బెల్లం శరీరంలోని హానికర ద్రవ్యాలను బయటకు పంపించడంలో సహాయపడుతుంది. కాలేయాన్ని శుభ్రంగా ఉంచి, ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తుంది. భోజనం చేసిన తర్వాత కొద్దిగా బెల్లం తీసుకుంటే జీర్ణక్రియ మెరుగవుతుంది. అజీర్తి, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తవు. పేగుల పని తీరును సజావుగా చేస్తుంది. బెల్లం శరీరాన్ని లోపలినుండి వెచ్చగా ఉంచుతుంది. ముఖ్యంగా చలికాలంలో బెల్లం తినడం వల్ల శరీరం గాఢంగా వేడి చెందుతుంది. అందుకే చలికాలంలో బెల్లంతో తయారైన పాకాలు, లాడూలు వంటివి తినడం ఆనవాయితీగా మారింది.

## మారేడు పండు జ్యూస్ తాగితే ఎన్నో లాభాలు!

మారేడు పండులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చర్మంపై ఏర్పడిన దద్దులు, ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. మారేడు పండులో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. తద్వారా కంటిచూపు మెరుగ్గా ఉంటుంది. మారేడు పండులోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. అలాగే గుండె సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో మారేడు పండు జ్యూస్ తాగితే ఎన్నో లాభాలు! ఉదయాన్నే ఖాళీ కడుపుతో మారేడు పండు జ్యూస్ తాగడం వలన జీర్ణ క్రియ మెరుగుపడడమే కాకుండా మలబద్ధక సమస్యను కూడా నివారిస్తుంది. మారేడు పండు జ్యూస్ షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో ఉంచుతాయి. జీవక్రియ మెరుగు పరచడం లో మారేడు పండు జ్యూస్ ఎంతో ఉపయోగపడుతుంది. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ ఉండడం వలన మారేడు పండు జ్యూస్ ఇమ్యూనిటీ బూస్టర్ గా పనిచేస్తుంది. ఈ జ్యూస్ రోజు తాగడం వలన చర్మం ముడుతలు రాకుండా ,ప్రకాశవంతంగా ఉండేలా చేస్తుంది.మారేడు పండులో అదిక ఫైబర్ ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంతో పాటు గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. మారేడు పండులోని యాంటీ ఇంఫ్లమేటరీ గుణాలు చర్మంపై మంట, వాపు వంటి సమస్యలను నివారిస్తాయి. తద్వారా మొటిమల నుంచి రక్షణ పొందవచ్చు. మారేడు పండులోని సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుకోవచ్చు. మారేడు పండులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది వేడి వాతావరణంలో మీ శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి అందించి బాడీని హైడ్రేట్ చేస్తుంది. మారేడు పండులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఫ్రీ రాడికల్స్ వల్ల జరిగే నష్టం నుంచి కాపాడతాయి. అలాగే క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. మారేడు పండులోని అధిక ఫైబర్ తొందరగా కడుపు నిండిన ఫీలింగ్ కలిగిస్తుంది. తద్వారా బరువు అదుపులో ఉంటుంది. మారేడు పండులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చర్మంపై ఏర్పడిన దద్దులు, ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. మారేడు పండులో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. తద్వారా కంటిచూపు మెరుగ్గా ఉంటుంది. మారేడు పండులోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. అలాగే గుండె సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి.


## రాత్రిపూట ఎక్కువసార్లు యూరిన్‌కి వెళ్తున్నారా..?

మన శరీర ఆరోగ్యాన్ని సూచించే ముఖ్యమైన అంశాలలో మూత్ర విసర్జన ఒకటి. మనం రోజులో ఎన్నిసార్లు మూత్రానికి వెళ్తున్నామనే దానిపై మన ఆరోగ్యం ఆధారపడి ఉండొచ్చు. అయితే అందరికీ ఒకే విధంగా ఉండదు. వయసు, జీవనశైలి, తాగునీటి పరిమాణం లాంటి అంశాలపై ఇది ఆధారపడుతుంది. మన శరీరంలోకి వెళ్లిన నీరు, ఆహారం లాంటివి జీర్ణం అయిన తర్వాత మిగిలిన వ్యర్థ పదార్థాలు మూత్ర రూపంలో బయటకు వస్తాయి. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధి చేస్తాయి. తర్వాత తయారైన మూత్రం మూత్రాశయంలో నిల్వ ఉంటుంది. అది నిండినప్పుడు మెదడుకు సంకేతం వెళ్తుంది. అప్పుడు మనం మూత్ర విసర్జన చేస్తాం. ఇది ఒక సహజ ప్రక్రియ. సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి రోజులో సగటున 6 నుంచి 7 సార్లు మూత్ర విసర్జన చేస్తాడు. అయితే రోజుకు 4 నుంచి 10 సార్లు మధ్యలో ఉన్నా అది కూడా సాధారణమే. కానీ రాత్రి సమయంలో ఒకసారికి మించి తరచుగా మూత్రానికి వెళ్లడం సాధారణం కాదు. ఇది శరీరంలో ఏదో మార్పు జరుగుతోందనే సంకేతం కావొచ్చు. ఈ కారణాల వల్ల కొంతమందికి తరచుగా మూత్రానికి వెళ్లాల్సి రావచ్చు. కానీ కొన్ని సార్లు ఇది దాగి ఉన్న ఆరోగ్య సమస్యల లక్షణం కూడా కావొచ్చు. మీరు రోజులో పదిసార్ల కంటే ఎక్కువ సార్లు లేదా నాలుగు సార్ల కన్నా తక్కువగా మూత్ర విసర్జన చేస్తే అది ఒక హెచ్చరిక కావొచ్చు.

అలాగే కింద ఇచ్చిన లక్షణాలు ఉన్నా వెంటనే డాక్టర్ ను కలవాలి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను కలిసి అసలు కారణాన్ని తెలుసుకొని చికిత్స తీసుకోవాలి. మీ శరీరానికి సంబంధించిన చిన్న చిన్న విషయాలను గమనించడం ద్వారా పెద్ద సమస్యలను ముందుగానే నివారించవచ్చు. మూత్ర విసర్జన అలవాట్లు కూడా అలాంటి వాటిలో ఒకటి. అలవాట్లు సాధారణంగా ఉన్నా బాగానే ఉంటుంది. కానీ మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకండి. ఆరోగ్యంగా ఉండటానికి ఎప్పటికప్పుడు శరీర సంకేతాలను గమనిస్తూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

## ఈ ఆహార పదార్థాలతో క్యాన్సర్ ముప్పు!

ప్రస్తుతం క్యాన్సర్ అనేది చాపకింద నీరులా విస్తరిస్తుంది. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరినీ వదిలిపెట్టడం లేదు. ప్రాథమిక స్థాయిలో కూడా దీని లక్షనాలు గుర్తించడం చాలా కష్టమైపోతుంది. దీని వలన చాలా మంది తమ ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకే క్యాన్సర్ పట్ల ప్రత్యేక అవగాహన కలిగి ఉండటమే కాకుండా మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. ప్రస్తుం క్యాన్సర్ కేసులు అనేవి విపరీతంగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా క్యాన్సర్ ప్రమాదంలో కీలక పాత్ర ఆహారందే ఉండటం వలన కొన్ని రకాల ఆహారపదార్థాలకు చాలా దూరంగా ఉండాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. హార్వర్డ్ పరిశోధన బృధం చేసిన ఓ పరిశోధనలో కొన్ని రకాల ఆహార పదార్థాలను అతిగా తీసుకోవడం వలన క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుందని చెప్తున్నారు. ప్రాసెస్ చేసిన ఫుడ్ క్యాన్సర్ ముప్పుకు పెద్ద కారణం అవుతుందంట. అందుకే వీలైనంత వరకు ఇలాంటి ఆహారపదార్థాలకు చాలా దూరంగా ఉండాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ప్రాసెస్ చేయబడిన మాంసాలను తినడం వలన ఇందులోని పాలీ సైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్లు వంటి సమ్మేళానాలు పెద్ద పేగు లేదా కడుపు క్యాన్సర్‌కు కారణం అవుతున్నాయంట. వీటి వలనే చాలా మంది క్యాన్సర్ బారినపడుతున్నారంటున్నారు ఆరోగ్య నిపుణులు. అధికంగా చక్కెర తీసుకోవడం, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు, ఫుడ్ తీసుకోవడం కూడా క్యాన్సర్‌కు కారణం అవుతుందంట. చక్కెర నేరుగా క్యాన్సర్‌కు కారణం కానప్పటికీ, అధిక మొత్తంలో చక్కెరను దీర్ఘకాలికంగా



తీసుకోవడం వల్ల మాత్రం క్యాన్స్ వచ్చే ప్రమాదం లేకపోలేదు అంటున్నారు నిపుణులు. చక్కెర ఎక్కువ తీసుకోవడం వలన ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, దీర్ఘకాలిక వాపు వస్తుంది, ఇవన్నీ రొమ్ము , పెద్దప్రేగు క్యాన్సర్‌లతో సహా అనేక క్యాన్సర్‌ల ప్రమాదాన్ని పెంచుతాయంట. అందుకే చక్కెరకు ఎంత దూరం ఉంటే అంత మంచిది. ప్యాకింగ్ చేసిన ఆహారాలు కూడా క్యాన్సర్ కారకాలే అంటున్నారు నిపుణులు. అల్ట్రా-ప్రాసెస్డ్ ప్యాక్డ్ ఆహారాలలో సంకలనాలు, ప్రిజర్వేటివ్‌లు, సోడియం, ట్రాన్స్ ఫ్యాట్‌లు అధికంగా ఉంటాయి. ఇవి వాపు, గట్ మైక్రోబయోమ్, జీర్ణ ,ఇతర క్యాన్సర్‌ల ప్రమాదాన్ని పెంచుతాయంట. అందుకే ప్యాకింగ్ చేసిన ఆహారాలకు చాలా దూరంగా ఉండాలంట. మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం. అందుకే మద్యపానం, ధూమపానం చేయకూడదంటారు. అయితే అమెరికన్ క్యాన్సర్ సొసైటీ ప్రకారం, మితమైన ఆల్కహాల్ వినియోగం కూడా రొమ్ము క్యాన్సర్, కాలేయం, అన్నవాహిక,పెద్దప్రేగు క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుందని తేలిందంట. అందుకే వీటికి దూరంగా ఉండటం చాలా మంచిదని చెప్తున్నారు నిపుణులు.

# సినిమా

# డైరెక్ట్‌గా ఓటీటీలోకి కీర్తి సురేశ్- సుహాస్ మూవీ




తెలుగులో ఫేమస్ పద్యాల్లో 'ఉప్పు కప్పురంబు.. నొక్క పోలికనుండు' ఒకటి. ఈ పద్యాన్నే టైటిల్‌గా పెట్టుకుని ఓ సినిమా వచ్చేస్తోంది. హీరోయిన్ కీర్తి సురేశ్– హీరో సుహాస్ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ ఉప్పు కప్పురంబు. ఈ చిత్రం థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలోనే రిలీజ్ కానుంది. అమెజాన్ ప్రైమ్ తన ఓటీటీ ప్లాట్‌ఫామ్ కోసం రూపొందించిన ఒరిజినల్ మూవీ ఇది.

**ఓటీటీలో..**

ఐవి శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎల్లనార్ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై రాధికా లావు నిర్మించారు. సినిమా బండి ఫేమ్ వసంత్ కథ అందించారు. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ప్రకటించారు. జూలై 4న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నట్లు పోస్టర్ రిలీజ్ చేశారు. చిట్టి జయపురం గ్రామవాసులు అందించే వినోదాల విందుకు సిద్ధంగా ఉండమని ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది.



## ఎ ఏంటి.. రాజా సాబ్‌కి సీక్వెల్ కూడానా.. మారుతి ఇచ్చిన క్లారిటీతో ఫ్యాన్స్ షాక్

రెబల్ స్టార్ ప్రభాస్ అరడజను సినిమాల షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. ఆయన గత కొద్ది రోజులుగా నటిస్తున్న ది రాజా సాబ్ టీజర్ ఈ రోజు విడుదలైంది. ఈ టీజర్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్ అని చెప్పాలి. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్ కూడా మరింత జోష్ తీసుకొచ్చింది. ప్రభాస్ కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోగా, సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అన్నీ కూడా ప్రేక్షకులకి మంచి మజాని అందించాయి. టీజర్‌లో ప్రభాస్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించాయి. వీఎఫ్ఎక్స్, తమన్ బీజీఎం మాత్రం టాప్ నాచ్‌లో ఉంది. ఇక కెమెరా వర్క్ కూడా గ్రాండియర్‌గా ఉంది. టీజర్‌తో రాజా సాబ్ మూవీపై భారీ అంచనాలు పెరిగాయి. డిసెంబర్ 5న విడుదల కానున్న ఈ చిత్రం కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రొమాంటిక్ కామెడీ హారర్ థ్రిల్లర్ గా ది రాజా సాబ్ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ సినిమా ఎవరి ఊహలకు అందదని మారుతి అన్నారు. ఈ మూవీ రన్ టైం, సీక్వెల్‌పై ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఈ సినిమాకు సంబంధించి చాలా కంటెంట్ తీసేసిన మారుతి ఫైనల్‌గా మూడు గంటల పాటు సినిమాని రెడీ చేస్తున్నట్టు చెప్పుకొచ్చాడు. తీయాల్సిన సీన్లు కొన్ని ఉన్నాయి. పాటలు బాలెన్స్. అవన్నీ కలిపితే మూడున్నర గంటలు గ్యారెంటీ. దాన్ని ఎంత ట్రిమ్ చేసినా మూడు గంటల లెక్క తేలుతుంది అని చెప్పుకొచ్చారు. ఇక ది రాజా సాబ్ మూవీకి సీక్వెల్ ఏమైనా ఉంటుందా?' అనే ప్రశ్నకి మారుతి స్పందించారు. పార్ట్ 2 కోసం బలవంతంగా స్టోరీని సాగదీసి రుద్దనని స్పష్టం చేశారు. 'మూవీ పూర్తయ్యాక చూద్దాం. పార్ట్ 2 కోసం బలవంతంగా కథ సాగదీసి రుద్దను. దానిపై ఫుల్ క్లారిటీ మాకు ఉంది. నటీనటులకు 8 గంటల వర్క్ అనేది సాధారణం. కానీ ఈ మూవీ కోసం మేము 18 గంటలు వర్క్ చేశాం. అందుకే టీజర్ సహా ఇంత మంచి అవుట్ పుట్ వచ్చింది.' అని చెప్పుకొచ్చారు. తమన్ అద్భుత మ్యూజిక్ అందిస్తున్నారు. అది సినిమాకే హైలెట్‌గా నిలుస్తుంది. హీరో ఎంట్రీ సాంగ్, ముగ్గురు హీరోయిన్స్‌తో మరో సాంగ్ అన్నీ డార్లింగ్ ఫ్యాన్స్‌తో పాటు ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తారని స్పష్టం చేశారు. ఓ అభిమానిగా నా హీరోను ఎలా చూపించాలనుకున్నానో అలానే చూపించా. ప్రభాస్ ప్రత్యేక కామెడీ టైమింగ్‌ను పాన్ ఇండియా స్థాయిలో చూపించాలనుకున్నాం. హారర్ కామెడీ జానర్‌కు డిఫరెంట్‌గా ఈ స్టోరీ ఉంటుంది. ప్రభాస్‌కు నాపై ఉన్న నమ్మకంతో ఈ తరహా కథ చేశాను అని మారుతి చెప్పుకొచ్చారు.



## తండ్రి జేబులో నుండి డబ్బులు కొట్టేసిన అక్కినేని హీరో..

### మరి ఈయన కొడుకులు సంగతేంటి?

తెలుగు సినీ రంగానికి ఎన్టీఆర్, ఏఎన్నార్ రెండు కళ్లు అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రమశిక్షణతో వారిద్దరు తమ నటనా జీవితాన్ని సాగించారు. నేటితరం నటులకు వారు ఆదర్శం. తెలుగుభాషా పరిరక్షణకు అక్కినేని నాగేశ్వరరావు ఎంతో కృషి చేశారు. తెలుగు చిత్రపరిశ్రమను మద్రాసు నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి అక్కినేని ముఖ్య కారకుడు. ఏఎన్ఆర్ కేవలం 16 ఏళ్ల వయసులోనే సినీ రంగంలోకి అడుగుపెట్టి తనదైన శైలిలో ప్రేక్షకులని అలరించారు. తుదిశ్వాస వరకు కూడా సినిమాల్లో నటిస్తూ తన ప్రతిభను చాటారు. తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాగేశ్వరరావు , సినీ పరిశ్రమలో ఎన్నో అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ లాంటి అత్యున్నత పురస్కారాలను అందుకుని తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు తనయుడిగా ఇండస్ట్రీకి వచ్చి తండ్రికి తగ్గ తనయుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నాగార్జున. విదేశాల్లో చదువు పూర్తి చేసుకున్న నాగ్ 'విక్రమ్' సినిమాతో హీరోగా సినీ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం 'మన్మథుడు' అనే ట్యాగ్‌తో మహిళా అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నారు. వరుస విజయాలతో కింగ్ నాగ్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నాగార్జున, త్వరలోనే కుబేర అనే సినిమతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'కుబేర' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ గత రాత్రి హైదరాబాద్‌లో జరగగా, ఈ కార్యక్రమంలో నాగార్జున ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ఈ ఈవెంట్‌లో యాంకర్ సుమతో నాగార్జున చిట్‌చాట్ లో భాగంగా ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. "అక్కినేని నాగేశ్వరరావు గారి వాలెట్ నుంచి డబ్బులు దొంగతనం చేశారా?" అనే ప్రశ్నకు "అవును, చేశాను!" అని నవ్వుతూ సమాధానమిచ్చారు. డబ్బు సంపాదించాలంటే ఉండకూడని లక్షణాలు ఏంటని అడిగితే, "ఆశ, బద్ధకం" అని తెలియజేశారు. ప్రస్తుత తరం యువతకు ఇచ్చే సలహా ఏమిటన్న ప్రశ్నకు "ఫోన్ చూడటం తగ్గించండి" అని సమాధానం ఇచ్చారు. అయితే నాగ్ కామెంట్స్ పై నెటిజన్లు "మీరూ అందరి మాదిరిగానే తండ్రి పాకెట్‌లోంచి డబ్బులు తీసారా?" అంటూ ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. అయితే తన కొడుకులు చైతూ, అఖిల్‌లు మాత్రం తన మాదిరిగా డబ్బులు దొంగతనం చేయలేదని స్పష్టం చేశారు. అందుకు కారణం తాను పర్స్ వాడకపోయేవాడినని చెప్పుకొచ్చారు.

## ఓర చూపులతో పిచ్చెక్కిస్తున్న శ్రీలీల



# రెండు విడతల్లో కుల-జనగణన



**ముంబై :** దేశంలో 15 ఏళ్ల తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు జన గణన జరగనుంది. రెండు దశల్లో పూర్తి కానున్న జన, కుల గణన పూర్తి చేయాలని హోం మంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం జనగణనపై గెజిట్ విడుదల చేసింది. దేశంలో రెండు విడతల్లో జనగణన జరగనుంది. జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్‌లో.. 2026 అక్టోబర్ 1 నాటికి కుల జనగణన ముగియనుంది. మిగతా రాష్ట్రాల్లో 2027మార్చి 1నాటికి జనగణన పూర్తికానుంది. 15 ఏళ్ల తర్వాత దేశంలో జన గణన జరగనుంది. దీనికి సంబంధించింది కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. 1948 జనాభా లెక్కల చట్టం (1948లో 37)లోని సెక్షన్ 3 ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ జనగణన చేపట్టాలని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో రెండు విడుతల్లో జన గణన జరగనుంది. 2026 అక్టోబర్ 1 నాటికి జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్, లడఖ్ లో జన గణన ప్రక్రియ ముగియనుంది. మిగతా రాష్ట్రాల్లో 2027 మార్చి 1 నాటికి జన గణన పూర్తి కానుంది. జనగణనతో పాటే కులగణన సైతం కేంద్రం నిర్వహించనుంది..జన గణన ఏవిధంగా జరపాలని అన్న దానిపై ఉన్నతాధికారులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే సమీక్ష జరిపారు. జనగణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పనిచేయనున్నారు. డిజిటల్ రూపంలోనే ట్యాబ్ ల ద్వారా జనాభా లెక్కల సేకరణ కొనసాగనుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటు ఉండనుంది.. జన, కుల గణనలో డేటా భద్రత కోసం కేంద్ర హోంశాఖ కఠినమైన చర్యలు తీసుకుంది.. సమాచారం సేకరణ, బదిలీ, స్టోరేజీని కోసం అత్యంత కట్టుదిట్టంగా భద్రతా చర్యలను తీసుకోనుంది హోంశాఖ..ప్రస్తుతం అధికారిక లెక్కల ప్రకారం.. భారత జనాభా 140 కోట్లు.. చైనా తరువాత అత్యంత అధిక జనాభా కలిగిన దేశంగా భారత్ ఉంది. 2011 లో చివరిసారి జన గణన జరిగింది. కోవిడ్ కారణం వల్ల 2021 లో జరగాల్సిన జన గణన వాయిదా పడింది. స్వతంత్ర భారత చరిత్రలో కుల ఆధారిత జన గణన జరగడం ఇదే తొలిసారి. ఈసారి జరిగే జన గణన వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లలో మార్పులు, మహిళా రిజర్వేషన్లు, డిలిమిటేషన్ నియోజవర్గాల పునర్విభజనకు ప్రామాణికంగా ఉండనుంది.ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేపట్టి రిజర్వేషన్లలో మార్పులు తీసుకువచ్చింది. మరి కేంద్రం చేసే జన కుల గణన దేశంలో ఎటువంటి మార్పులు తీసుకువస్తుందో వేచి చూడాలి

**16వ జనగణన**

2027 మార్చి 1వ తేదీ నాటికి రెండు దశల్లో పూర్తి కానున్న జన, కుల గణన పూర్తి చేయాలని హోం మంత్రి అమిత్ షా అధికారులను ఆదేశించారు.. జనగణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పనిచేయనున్నారు. డిజిటల్ రూపంలోనే ట్యాబ్ ల ద్వారా జనాభా లెక్కల సేకరణ సాగనుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటు కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కేంద్ర హోంశాఖ కఠినమైన చర్యలు తీసుకుంటుంది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని హోంశాఖ అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది. సెక్షన్ 3, జనగణన చట్టం, 1948 ప్రకారం జన-కులగణనను చేపట్టనున్నట్లు వివరించింది. మొత్తంగా 16వది. స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన ఇది. తొలి దశలో భాగంగా హిమాలయ ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లద్దాఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో జరుగుతుంది. తొలి విడత ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి జరుగుతుంది. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో రెండో దశలో 2027, మార్చి 1 నుంచి జన గణనను చేపట్టనున్నారు. ఈసారి జనాభా లెక్కలతోపాటే కుల గణనను కూడా చేపట్టనున్నారు.దేశంలో 1872 నుంచి జనగణన చేస్తున్నారు. సాధారణంగా జనగణనను పదేళ్లకోసారి నిర్వహిస్తారు. చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. అప్పుడు కూడా రెండు విడుతల్లో ఈ ప్రక్రియ జరిగింది. ఆ ప్రకారంగా 2021లోనే జన గణనను నిర్వహించాలి. అయితే నాటి కొవిడ్ కల్లోలపరిస్థితుల కారణంగా ఈ ప్రక్రియ వాయిదా పడింది. దీంతో తాజాగా 16 ఏళ్ల తర్వాత మళ్లీ జనాభా గణనను కేంద్రం ఉపక్రమించింది. జనాభా లెక్కల సేకరణకు కేంద్రం 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసింది. ఇక 2021లో జనగణన కోసం ప్రభుత్వం రూ.12,695.58 కోట్లను కేటాయించగా.. ఈసారి జనగణనకు రూ. 13 వేల కోట్ల వరకూ వ్యయం అయ్యే అవకాశం ఉండగా.. ప్రస్తుతానికి కేంద్రం 2025-26 బడ్జెట్‌లో కేవలం రూ. 574.80 కోట్ల నిధులను మాత్రమే కేటాయించింది.

# దయచేసి ఆపండి..
# ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఎయిరిండియా బాధిత కుటుంబం విజ్ఞప్తి

**ఇంటర్‌నెట్ డెస్క్:** అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనలో 241 మంది విమాన ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఓ వైపు ప్రమాదంలో తమ వారు ప్రాణాలు కోల్పోయారనే షాక్ నుంచి ఇప్పటికీ వారి కుటుంబ సభ్యులు తేరుకోలేకపోతున్నారు. తమ వారి మృతదేహాల కోసం తిండీ నిద్రా లేకుండా ఘటనా స్థలంలో నాలుగు రోజులుగా పడిగాపులు కాస్తున్నారు. మరోవైపు మృతులకు సంబంధించిన ఫొటోలు, పలు వీడియోలను ఉపయోగించుకొని పలువురు ఇన్‌ఫ్లుయెన్సర్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తుండడంతో విసుగు చెందిన మృతుల కుటుంబసభ్యులు ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. రాజస్థాన్‌లోని బాంస్‌వాడకు చెందిన డాక్టర్ కోమి వ్యాస్ భార్యాపిల్లలతో విమాన ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. వారి కుటుంబానికి చెందిన ఫేక్, ఫొటోలను పలువురు నెటిజన్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారని కోమి వ్యాస్ బంధువు కుల్దీప్ భట్ ఆరోపించారు. లైక్స్, వ్యూస్ కోసం ప్రమాద ఘటనకు సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. "మా కుటుంబానికి వచ్చిన కష్టంతో ఇప్పటికే మేమంతా మానసికంగా కుంగిపోయి ఉన్నాం. మాలాగే మరో 270కి




పైగా కుటుంబాలు తమ వారిని కోల్పోయి విచారంలో మునిగిపోయి ఉన్నాయి. కానీ ఇవేవీ పట్టించుకోకుండా కొందరు ఇన్‌ఫ్లుయెన్సర్లు వారి లైక్‌లు, కామెంట్ల కోసం ప్రమాదానికి సంబంధించిన వీడియోలను దుర్వినియోగం చేస్తున్నారు. కోమి కుటుంబం విమానం ఎక్కగానే దిగిన ఫొటో ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఆ ఫొటో నుంచి ఏఐ వీడియోలు చేస్తున్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుమార్తె మిరియా (8)కు చెందినదని ఓ మృతదేహం ఫొటోను షేర్ చేస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆమెకు దహన సంస్కారాలు చేస్తున్నట్లు మరికొన్ని వీడియోలు కూడా పెడుతున్నారు. చిన్నారి శరీరం పూర్తిగా కాలి బూడిదయ్యిందని వదంతులు సృష్టిస్తున్నారు. కోమి పేరుతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు తెరిచి.. వారి ఫొటోలు దుర్వినియోగం చేస్తున్నారు. ఇప్పటివరకు వారి మృతదేహాలు కూడా దొరకకపోవడంతో శోకసంద్రంలో మునిగిపోయి ఉన్నాము. లైకుల కోసం తప్పుడు ప్రచారాలు వ్యాప్తి చేస్తూ.. మమ్మల్ని మరింత క్షోభకు గురిచేయకండి" అని విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానాశ్రయానికి సమీపంలో ఉన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస ప్రాంతం వద్ద కూలిపోవడంతో మొత్తం 274 మంది మృతిచెందారు. రాజస్థాన్‌కు చెందిన డాక్టర్ కోమి వ్యాస్ ఇటీవలే లండన్‌కు వెళ్లారు. తన కుటుంబాన్ని కూడా లండన్‌కు తీసుకెళ్లేందుకు ప్రమాదం జరగడానికి రెండు రోజుల క్రితమే ఇండియాకు తిరిగివచ్చారు. ఎన్నో ఆశలతో కుటుంబమంతా కలిసి లండన్‌కు బయలుదేరగా ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయారు.

## మోదీకి సైప్రస్ అత్యున్నత పురస్కారం..



**నికోసియా:** సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3' ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారం అందుకున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ తొలి అధ్యక్షుడు మకరియోస్ 3 పేరుతో ఈ అత్యున్నత పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుదైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు. రెండు దేశాల మధ్య క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం. అవార్డు ప్రదానానికి సంబంధించిన వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇరుదేశాల మధ్య స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామని చెప్పారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్న ప్రధానికి నికోస్ క్రిస్టోడౌలిడెస్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. సైప్రస్ పర్యటన అనంతరం కెనడాకు మోదీ పయనమవుతారు. అక్కడ జరుగనున్న జీ-7 సదస్సులో పాల్గొంటారు. చివరిగా క్రొయేషియాలో అధికారిక పర్యటన జరుపుతారు.

# ఆ వంతెన ప్రమాదకరమని ముందే హెచ్చరించాం



**పుణె:** మహారాష్ట్రలోని ఇంద్రాయణి నదిపై వంతెన కూలిపోయిన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఈ వంతెన ప్రమాదకరమని ఘటన జరగకముందే హెచ్చరించామని తెలిపారు. దీని తీవ్రత గురించి తెలియక పర్యటకులు దానిపైకి వెళ్లి ఉంటారని అన్నారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రమాద ఘటన జరగకముందే ఆ వంతెన ప్రమాదకరమని స్థానిక కలెక్టర్ ఇప్పటికే ప్రకటించారు. అక్కడ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. కానీ, దాని తీవ్రత గురించి తెలియక అధిక సంఖ్యలో వంతెన పైకి వెళ్లారు. తుప్పు పట్టిన వంతెన బరువు ఆపలేక కూలిపోయింది. అయితే.. కొత్త బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయి" అని ఫడణవీస్ తెలిపారు. ఈ ప్రమాదం తర్వాత పర్యాటక ప్రాంతాల్లో భద్రతా చర్యలు మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాగా.. పుణె జిల్లాలోని ఇంద్రాయణి నదిపై కుందమాలా పర్యాటక ప్రాంతానికి ఆదివారం పర్యటకులు అధిక సంఖ్యలో వచ్చారు. అక్కడున్న ఇనుప వంతెనపై అనేక మంది వచ్చి నిలబడిన క్రమంలోనే కొంతభాగం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో అనేక మంది పర్యటకులు గల్లంతయ్యారు. వీరిలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## 'భయంతో చచ్చిపోతున్నాం'



**ఢిల్లీ:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం నడుస్తోంది. బాంబు దాడుల కారణంగా భయాందోళన వాతావరణం నెలకొంది. మరోవైపు.. ఇజ్రాయెల్‌లో ఉన్న వివిధ దేశాల ప్రజలు ఎప్పుడేం జరుగుతుందో తెలియక బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని కాలం గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్‌లో ఉన్న భారతీయులకు తరలించేందుకు ?కేంద్రం ఆపరేషన్ చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న వేళ ఇరాన్‌లో విదేశీయుల తరలింపునకు ఆ దేశ అధికారులు అనుమతి ఇచ్చారు. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న భారతీయులను తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ చేపట్టనుంది. ఇరాన్‌లో సుమారు పదివేల మంది భారతీయులు ఉన్నట్టు తెలుస్తోంది. ఆపరేషన్ పేరుతో ఖరారు చేయాల్సి ఉన్నట్టు సమాచారం. అయితే, ప్రస్తుతం గగనతలం మూసివేసినందున.. భూసరిహద్దుల మీదుగా విదేశీయులకు తీసుకెళ్లొచ్చని ఇరాన్ విదేశీ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ఇరాన్‌లో తమ పరిస్థితి దినదినగండంగా ఉందని భారతీయ విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తాము నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వీలైనంత త్వరగా తమను స్వదేశానికి తీసుకెళ్లాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి వైద్య విద్యార్థి ఇంతిసాల్ మొహిదీన్ మాట్లాడుతూ..'శుక్రవారం తెల్లవారుజామున భారీ పేలుడు శబ్దాలతో నిద్రలో నుంచి ఉలిక్కిపడి లేచా. నాతోపాటు చాలామంది బేస్‌మెంట్‌కు పరుగులు తీశాం. అప్పటినుంచి మాకు నిద్ర లేని రాత్రులే మిగిలాయి.

## విమానం మండుతుండగా నడుచుకుంటూ బయటకు.. మృత్యుంజయుడి మరో వీడియో



ఇంటర్నెట్ డెస్క్: అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్ ప్రమాదం అనంతరం ఆయన నడచుకుంటూ అంబులెన్స్ ఎక్కిన దృశ్యాలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన ప్రమాద స్థలం నుంచి నడుచుకుంటూ వస్తోన్న దృశ్యాలు ఉన్నాయి. విమానం నివాస సముదాయాల మధ్య బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలగానే స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో తెలుపు రంగు టీషర్ట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి రోడ్డుపైకి రావడం గమనించారు. ఆయనను చూసి తొలుత వారు షాక్ అయ్యారు. ఆ తర్వాత శరీరంపై గాయాలు చూసి వెంటనే అక్కడి నుంచి తీసుకెళ్లారు. అనంతరం ఆ వ్యక్తి.. ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ అని తెలిసింది. ఘటనాస్థలం నుంచి ఆయన బయటకు వస్తుండగా వెనుక విమానం కాలిపోయిన దృశ్యాలు ఈ వీడియోలో కన్పించగా.. ప్రమాదం కారణంగా అక్కడ భారీ ఎత్తున పొగ అలుముకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా (%ూఅతీ ×అఎఖు%) విమానంలోని 11-ఏ సీటులో ఆయన కూర్చున్నారు. విమానం కూలగానే తన సీటు విరిగి కింద పడిపోయిందని.. అందుకే విమానంలో చెలరేగిన మంటలు తనకు అంటుకోలేదని ఇటీవల తెలిపారు. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నట్టు.. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ బయటకు వచ్చానని అన్నారు. ఈ ప్రమాదంలో విమానంలో 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కరే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఇక, విమానం భవనంపై కూలడంతో అందులోని 33 మంది మృతిచెందిన సంగతి తెలిసిందే.

## నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం..

**ఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఆరోగ్యం మెరుగుపడుతోంది. అనారోగ్య సమస్యలతో ఆదివారం ఆమె ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలోని గ్యాస్ట్రో విభాగంలో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యపరిస్థితిని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ వెల్లడించారు. ఈ నెల 9న సోనియా ఇదే ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కొన్ని రోజుల క్రితం శిమ్లా పర్యటనలో ఉన్న ఆమెకు రక్తపోటు ఎక్కువకావడంతో అక్కడ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న విషయం తెలిసిందే.

## భారీ పేలుడు.. ఐదుగురు మహిళలు మృతి, తొమ్మిది మందికి గాయాలు

ఉత్తర ప్రదేశ్‌లోని బాణసంచా కర్మాగారంలో సోమవారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో తొమ్మిది మంది మహిళలకు తీవ్రగాయాలు అయ్యాయి. వీరందరినీ హుటాహుటిన దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించారు. అటార్సి గ్రామంలోని టపాసుల తయారీ కేంద్రంలో ఈ పేలుడు సంభవించింది. విషయం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి అత్యవసర సేవలైన అగ్నిమాపక, అంబులెన్స్, పోలీసులు భారీగా చేరుకున్నారు. చనిపోయిన వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ ఘటనపై రాజబ్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ.. 'ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు అటార్సిలోని లైసెన్స్ పొందిన బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, అంబులెన్స్, అగ్నిమాపక దళం ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళా కార్మికులు మరణించారు. తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.